


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 26 జూలై 2025 13 పేజీలు




## వర్షాల వేళ విద్యుత్ ప్రమాదాలు
# అప్రమత్తతే రక్షణ



- చిన్న తప్పిదాలే పెద్ద ప్రమాదాలకు దారి
- రైతులే ప్రధానంగా బలి
- విద్యుత్ రిపేర్ల విషయంలో అజాగ్రత్త ప్రాణాంతకం

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో ఇటీవల కురుస్తున్న అతి భారీ వర్షాలు ప్రజల జీవన విధానాన్ని భారీగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, సాధారణ వినియోగదారులు విద్యుత్ సంబంధిత అనేక ప్రమాదాలకు లోనవుతున్నట్లు వాస్తవాలు చెబుతున్నాయి. వర్షాలు, తడి భూములు, నీరు నిలిచే పరిస్థితుల మధ్య విద్యుత్ సరఫరా ప్రమాదకరంగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తముగా ఉండటడమే శ్రీరామ రక్షణ.. 2లో

## బిసి గురుకుల పాఠశాలలో
# ఎలుకల కలకలం

- ఆరుగురు విద్యార్థులకు గాయాలు



సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లిలో మహాత్మా జ్యోతి బాపూలే బిసి బాలుర గురుకులంలో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటన కలకలం రేపింది. హుజురాబాద్ మున్సిపల్ పరిధి బోర్నపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాల (సైదాపూర్)లో బుధవారం రాత్రి ఆరుగురు విద్యార్థులను ఎలుకలు కరిశాయి. గురువారం ఉదయం ఎలుకలు కలిసిన ఆరుగురు విద్యార్థులతో పాటు మరో ముగ్గురిని



కూడా హుజురాబాద్ ప్రభుత్వ ఏరి యా ఆసుపత్రికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తీసుకొని వెళ్ళి వ్యాక్సిన్ ఇప్పించారు. కాగా ఈ విషయం ఆలస్యంగా శుక్రవారం బయటకు వచ్చింది. ఎలుకల కాటుకు గురైన వారిలో 8వ తరగతి చదువుతున్న యశ్వంత్, సాయి చరణ్, కౌశిక్, అక్షిత్, శృజన్, 9వ తరగతికి చెందిన రక్షిత్ లు ఉన్నారు. గురుకుల పాఠశాలలో పిల్లలను ఎలుకలు కరిసాయన్న వార్త తెలియడంతో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ (మిగతా 2లో)



# రేషన్ కార్డు అనేది పేదల ఆత్మ గౌరవం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య జగిత్యాల ప్రతినిధి 2లో



## ఆర్థిక వృద్ధి సాధించాలి ఆదర్శంగా నిలవాలి..

- రైతులు మహిళా సంఘాల సభ్యులకు మద్దతుగా ఉండాలి..
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- వన్ పల్లిలో గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణం ప్రారంభం

2లో

సూర్య వీర్నపల్లి



# వర్షాల వేళ విద్యుత్ ప్రమాదాలు అప్రమత్తతే రక్షణ

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

**- రైతులే ప్రధానంగా బలవుతున్నారు**


ప్రతి ఏడాది వర్షాకాలంలో విద్యుత్ కారణంగా జరిగే ప్రమాదాల్లో అధిక శాతం బాధితులు రైతులే. నాణ్యతలేని మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీస్ వైర్ల వాడకమే ఇందుకు ప్రధాన కారణం. సరైన ఇన్సులేషన్ లేకుండా నీరు మునిగిన మోటార్లను చేతులారా తాకడం, పైపుల దగ్గర పనిచేయడం వల్ల ప్రాణాలు పోతున్న దురదృష్టకర పరిస్థితి కనిపిస్తోంది. ఎర్తింగ్ లేకపోవడం వల్ల కరెంట్ కంచెల ద్వారా కూడా ప్రాణహానులు సంభవిస్తున్నాయి.

**- విద్యుత్ కంచెలు చట్టరీత్యా నేరం**

అధిక శాతం గ్రామాల్లో కరెంట్ కంచెలు వ్యవసాయ భూముల్లో కనబడటం కొనసాగుతోంది. ఇది ప్రజలకే కాకుండా పశువులకూ ప్రమాదకరం. విద్యుత్ కంచెలు చట్టరీత్యా నేరమని తెలుసుకోవడం చాలా అవసరం.

**- చిన్న తప్పిదాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తున్నాయి**

వర్షాల సమయంలో తడి చేతులతో మొబైల్



ఫోన్ మాట్లాడడం, చార్జింగ్‌లో ఉండగానే ఫోన్ వినియోగించడం వల్ల మరణాలు సంభవిస్తున్న ఉదాహరణలు ఇప్పటికే నమోదయ్యాయి. ఇదే విధంగా, ఇంట్లో బట్టలు ఆరేయడానికి ఉపయోగించే జీఐ వైర్లలోకి విద్యుత్ ప్రవహించి ప్రమాదాలకు దారితీస్తోంది. ప్లాస్టిక్ దండేలు వాడటమే సురక్షితమని ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

**- రిపేర్ల విషయంలో అజాగ్రత్త ప్రాణాంతకం**

మరిచిపోలేని ఒక కీలక అంశం వినియోగదారులు తమ సొంతంగా ఫ్యూజులు మార్చడం, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రిపేర్లు చేయడం వంటివి చేయడం. ఈ అలవాట్లే అనేక జీవితాలను బలితీసుకుంటున్నాయి. అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్ లేదా విద్యుత్ సిబ్బందితో మాత్రమే పనులు చేయించుకోవాలి.

**- తక్షణ స్పందనకు టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలి**

ప్రమాదకర పరిస్థితులు కనిపించినప్పుడు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సమాచారం ఇవ్వాలి. అయితే, ఈ నంబర్ వినియోగంపై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. వర్షాకాలంలో విద్యుత్ సంబంధిత ప్రమాదాలు నివారించాలంటే అవగాహన, ముందు జాగ్రత్తలు, నియమ నిబంధనలు పాటించడం తప్పనిసరి. పై సూచనలు ఒక అవగాహన పరమైన గమనిక మాత్రమే కాక, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాణాలను రక్షించే మార్గదర్శకాలను సూచిస్తున్నాయి. స్థానిక పాలకులు, రైతు సంఘాలు, విద్యుత్ శాఖలు కలిసి ఈ సూచనలను భద్రత చర్యలుగా అనుసరించాలి. అప్పుడే విద్యుత్ ప్రయోజనం, ప్రజల రక్షణ రెండూ సమపాళ్లలో సాధ్యమవుతాయి.

# బిసి గురుకుల పాఠశాలలో ఎలుకల కలకలం

*(మొదటి పేజీ తరువాయి)*

బండ శ్రీనివాస్, పలువురు నాయకులు పాఠశాలకు వెళ్లి పిల్లలను పరామర్శిం చారు. సంఘటనపై ప్రిన్సిపాల్ రాణిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల చుట్టూ రైస్ మిల్లు, పౌల్ట్రీ ఉన్నాయని, చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉండవని, దీని వల్ల ఎలుకలు వస్తున్నాయని ఆయనకు పిల్లలు వివరించారు. కాగా ఈ విషయమై ప్రిన్సిపల్ రాణిని వివరణ కోరగా... విద్యార్థులకు ప్రమాదం ఏమి లేదని, ఆరుగురికి కరిచినట్లు తెలిసిందని, మరో ముగ్గురిని కరిచినట్లు అనుమానం ఉందని తెలిపారు. అందరికి వ్యాక్సిన్ వేయించినట్లు ఆమె తెలిపారు. పాఠశాల చుట్టూ రైస్ మిల్లులు, ముళ్ల తుప్పలు, చెత్తా చెదారం ఉండడంతో ఎలుకలు అధికంగా వస్తున్నాయని, విద్యార్థులను కరిచిన తర్వాత ఎలుకల బోన్లు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ అధికారులకు సైతం పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు.

**- గురుకులాన్ని సందర్శించిన అధికారులు.....**

గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కరిసాయన్న సమాచారం మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు గురుకులాల అధికారి తిరుపతి రెడ్డి, కరీంనగర్ ఆర్డీఓ అలెఖ్య, ఇంచార్జి డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రావణ్ కుమార్, హుజురాబాద్ సిడిపిఓ సుగుణ, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, సూపర్ వైజర్ సోమ రమేష్ లు గురు కులాన్ని సందర్శించారు. వాస్తవ విషయాలను పరిశీలించి నివేదికను



కలెక్టర్ కు సమర్పిస్తామని తెలిపారు. కాగా శనివారం పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి పిల్లలను అన్ని పరీక్షలు చేస్తామని డాక్టర్ శ్రావణ్ కుమార్ తెలిపారు.

# రేషన్ కార్డు అనేది పేదల ఆత్మ గౌరవం

సూర్య జగిత్యాల ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా జూలై 25 నుండి ఆగస్టు 10 వరకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ మండల కేంద్రాల్లో కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బి ఎల్ ఎన్ గార్డెన్ లో జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 11,415 కొత్త తెల్ల రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మనిషికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇక, కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు తాజాగా అవకాశం కల్పించిందని తెలిపారు. రేషన్ కార్డుల స్థితిని పౌరసరఫరాల శాఖ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని, రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రత్యేకంగా రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుల పంపిణీ ఆశించిన మేర జరగలేదని ఎక్కువ సంఖ్యలో రేషన్ కార్డు దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి రేషన్ కార్డులు పంపిణీని ప్రభుత్వం మొదలు పెట్టిందని అన్నారు. జూలై 25 నుంచి ఆగస్టు 10 వరకు దాదాపు 15 రోజుల పాటు రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ రోజు తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రేషన్ కార్డులు లేక పథకాలకు



దూరంగా ఉన్న వారికి ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయంతో ప్రయోజనాలు దక్కనున్నాయని, ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్డీఓ మధు సుధన్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలి

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న గురుకులాలలో తీవ్ర అసౌకర్యాలతో ఉన్నాయని, వెంటనే వాటికి పక్కా భవనాలు ప్రభుత్వం వెంటనే నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ శుక్రవారం హుజురాబాద్ ప్రాంతంలోని పలు గురుకులాలను సందర్శించి పిల్లలతో గురుకులాల సౌకర్యాలు, అసౌకర్యాలు పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో నడుస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు నూతన భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వర్షకాలం సందర్భంగా రగ్గులు, బెడ్స్ ఇవ్వాలని కోరారు. గురుకులాలు సమస్యలు నిలయంగా మారాయని, తరచుగా గురుకులాలలో ఫుడ్ పాయిజన్ లు జరగడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, గురుకులాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల ఎలుకలు హాస్టల్లోకి వచ్చి విద్యార్థులకు కాట్లు వేస్తున్నాయని, అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టళ్లకు నూతన భవనాలను నిర్మించాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్, నాయకులు గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విపక్షాల గొంతు నొక్కే కేంద్రం

**- బీసీ రిజర్వేషన్లపై స్పష్టత అవసరం**

**- స్థానిక సంస్థల ఎన్నికలకు సీపీఐ సిద్ధం కావాలి**

**- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

సూర్య, కరీంనగర్



కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విస్మరించి ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోందని, పార్లమెంట్ సమావేశాలను పదేపదే వాయిదా వేస్తూ విపక్షాల గొంతు నొక్కుతోందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విమర్శించారు. ఉపరాష్ట్రపతి విషయంలోనూ బీజేపీ అనుచితంగా వ్యవహరిస్తోందన్నారు.కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్‌పై కేంద్రం ఇంకా స్పష్టత ఇవ్వకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ ఆలస్యం వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడే అవకాశముందన్నారు. రానున్న ఎన్నికల్లో సీపీఐ పూర్తిస్థాయిలో పోటీ చేయాలని, పార్టీ శ్రేణులు కమిటీలుగా ఏర్పడి సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, తదితర నేతలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో ఎగిరేది గులాబీ జెండానే

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

సూర్య,చొప్పదండి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎగిరేది గులాబీ జెండానే అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం చొప్పదండి పట్టణంలో మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై మాట్లాడారు. హైకోర్టు మొట్టి కాయలు వేస్తే తప్ప రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలు పెడుత లేడని ఎద్దేవా చేశారు. మోసపూరిత దొంగ 420 హామీలు ఇచ్చి నెరవేర్చక స్థానిక సంస్థలు ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా లేరని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యాలని హేళన చేశారు. కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కకుండా ప్రజలు మళ్లీ గులాబీ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గంలో అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కేటీఆర్ పిలుపుమేరకు సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలంలో కేసీఆర్ కిట్లను పంపిణీ చేస్తే అవి ఎక్స్పైర్ అయ్యాయని కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే మళ్లీ గులాబీ జెండా ఎగురవెయ్యాలని అన్నారు. అనంతరం జాతి స్థాయిలో ఉత్తమ సొసైటీ అవార్డు అందుకున్న సంఘ చైర్మన్ వెల్మ మల్లారెడ్డిని సన్మానించారు.



# విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆన్ అకాడమీ పేరుతో జే.ఈ.ఈ మెయిన్స్, నీట్ పోటీ పరీక్షలకు ఆన్లైన్ కోచింగ్ తరగతులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తరగతుల్లో శిక్షణ తీసుకొని పోటి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. పిల్లల ఆంగ్ల భాష స్కిల్ పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి తరువాత విద్యార్థులకు మెడికల్ పట్ల ఆసక్తి ఉంటే నీట్



శిక్షణ, ఇంజనీరింగ్ ఆసక్తి ఉన్న విద్యార్థులకు జేఈఈ ప్రవేశ పరీక్ష రాసేందుకు అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో జిల్లాలోని 13 కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆన్ అకాడమీ పేరుతో నీట్, జేఈఈ ప్రవేశ పరీక్షలకు శిక్షణ తరగతులను ప్రారంభించి దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని మిగిలిన 26 రెసిడెన్షియల్ పాఠశాలలో శిక్షణ ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 8 నుంచి 12వ తరగతులు విద్యార్థుల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని రెగ్యులర్ అకాడమిక్‌తో పాటు అదనంగా నేర్చుకోవాలని, ఈ తరగతుల వల్ల భవిష్యత్తులో పోటీ పరీక్షలకు చాలా ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, స్టాక్ రూమ్‌లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,పాఠశాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో డి.డబ్ల్యు.ఓ లక్ష్మీ రాజం,పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణలు విద్యార్థులు భాగస్వామ్యులు కావాలి

**- జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వనజ కుమారి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సమాజంలో పెరిగిపోతున్న మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వనజ కుమారి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థినులకు మాదక ద్రవ్యాల నిరోధకతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి వనజ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సబ్ఇన్స్ పెక్టర్ వినీత రెడ్డి, యాంటీ డ్రగ్ వారియర్ పోలీస్ కానిస్టేబుల్ వెంకట రమణ ముఖ్య అథిదులుగా హాజరై మాదక




ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు రవాణా చేసేవారికి, ఉపయోగించే వారికి విధించే శిక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ కుటుంబాన్ని, చుట్టూ పరిసరాలను గమనిస్తూ ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నా,సరఫరా చేస్తున్నా పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని,వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించాలని తెలియచేసారు. అనంతరం కళాశాల ఆవరణలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మురళీ, సీతారాము, సునీత, శ్రీనివాస్, అఫ్రోజ్ సుల్తానా, ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, సునీత, జబిఉల్లా, గంగరాజు, షాహిదా, కృష్ణవేణి విద్యార్థినులు పాల్గొన్నారు.

## 1008 శ్రీ చక్రాలతో కోటి కుంకుమార్చన

**సూర్య సిరిసిల్ల టౌన్**

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో సుహాసినిలాచే వెయ్యి ఎనిమిది శ్రీ చక్రాలతో కోటి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పవిత్ర శ్రావణమాసం కావడంతో మహిళలు భారీగా తరలివచ్చి ఈ కోటి కుంకుమార్చనలో పాలు పంచుకున్నారు.సిరిసిల్ల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలోని శ్రీ రాజేష్ శ్యామల శ్రీ వారాహి సహిత శ్రీ లలిత త్రిపుర సుందరి శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీ నారాయణ దేవాలయ నాలుగో వార్షికోత్సవ సందర్భంగా సుహాసినిలచే 1008 శ్రీ చక్రాలతో కోటి కుంకు మార్చన కార్యక్రమం చేపట్టారు. ఈనెల 20 నుండి ప్రారంభమైన కోటి కుంకుమార్చన కార్యక్రమం నేటికీ ఐదో రోజుకు చేరుకుంది. పవిత్ర శ్రావణ మాసం మొదటి శుక్రవారం కావడంతో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కోటి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 1000 మందికి పైగా మహిళలు తరలిరాక ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కోటి కుంకుమార్చ న అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కుంకుమార్చనలో పాల్గొనే సుహాసినిలకు ఉచితంగా పూజా సామాగ్రిని అందించినట్లు ఆలయ ధర్మకర్త సాగర్ గురు స్వామి తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, మట్టి అందించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల తుర కాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి సమస్య ఉన్నదని కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఎంపీడీఓలు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఎరువుల దుకాణ సముదాయంలో ఆకస్మిక తనిఖీ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని వెస్టీజ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ దుకాణ సముదాయంలో శుక్రవారం వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల లైసెన్స్ లేకుండా అమ్ముతున్న వివిధ రకాలైన ఎరువుల స్టాక్‌ను గుర్తించి, స్టాక్ మొత్తం జప్తు చేశారు. అనంతరం ఎఫ్సిఒ 1985, నిత్య అవసరాల చట్టం 1955పై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జాల్ బేగం, సహాయ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు అన్ని వేళలో అందుబాటులో ఉంచాలి

**- జాయింట్ రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ ఎస్వీ ప్రసాద్**

**సూర్య, తంగళ్లపల్లి**



వ్యవసాయ ఉత్పత్తుల కమిషనర్,కార్యదర్శి ఆదేశాల మేరకు ఎరువుల నిలువలు, అమ్మకాలపై ఆకస్మిక తనిఖీ అధికారిగా నియమితులైన జాయింట్ రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ ఎస్వీ ప్రసాద్ నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ రైతులకు అన్నివేళలా ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతులకు సంఘాల ద్వారా సేవలందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా సహకార అధికారి టి.రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి రమాదేవి, సంఘం కార్యదర్శి అజయ్, సిబ్బంది అంజయ్య, రాజయ్య, సాయి పాల్గొన్నారు.

## హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి వచ్చింది. మధ్యాహ్న భోజన నిర్వాహకుల ఇబ్బందులు దూరం చేసింది. కలెక్టర్ బుధవారం వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కట్టెల పొయ్యిపై వంటలు సిద్ధం చేస్తూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇబ్బంది పడుతుండడాన్ని గుర్తించారు. వెంటనే ఆ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం హన్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందజేశారు. దీంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆహార పదార్థాలను గ్యాస్ స్టవ్ పైనే సిద్ధం చేశారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో తమ పాఠశాలలోని కట్టెల పొయ్యి దూరమై గ్యాస్ కనెక్షన్ అందుబాటులోకి రావడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు.

## గొర్రెల కాపర్లు అప్రమత్తంగా ఉండాలి

**- మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్**

**సూర్య, గంభీరావుపేట**




గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల గొర్రెల, మేకల కాపరులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ సూచించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున పిడుగులు పడే అవకాశం ఉంటది కాబట్టి, జీవాలను చెట్ల కిందకు పోకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, వాగులు వంకలు చెరువులు పొంగి పొర్లుతున్నందున వాటికి దూరంగా ఉండి తమ ప్రాణాలను కాపాడుకోవాలి గొర్ల కాపారులకు విజ్ఞప్తి చేశారు. ఇనుప కరెంటు స్తంభాలకు విద్యుత్ లైన్‌లకు పాత ఇండ్ల ఆవరణలో ఉన్న గోడల వద్దకు మూగజీవాలను పోనీయకుండా యాదవ సోదరులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలో బిఎల్ఎన్ గార్డెన్స్‌లో జగిత్యాల అర్బన్ రూరల్ మండలానికి చెందిన ప్రజలకు నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల






సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుతోందని, పేదలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని సరఫరా చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్, మహిళలకు మహాలక్ష్మి పథకం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ లక్షల మందికి లబ్ధి చేకూరుస్తుందన్నారు.కార్యక్రమంలో RDO మధుసూదన్, ఎమ్మార్వో లు రామ్మోహన్, శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, నోడల్ అధికారి రాజ్ కుమార్, ఎంపీడీవో లు రమాదేవి,విజయ లక్ష్మీ,సీనియర్ నాయకులు గిరి నాగభూషణం, కోలుగురి దామోదర్ రావు,గడ్డం నారాయణ రెడ్డి, బాల ముకుందం,నక్కల రవీందర్ రెడ్డి, రౌతుగంగాధర్,ములసపు మహేష్, తాజా మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లలితామాత ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితా మాత ఆలయంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఒడిబియ్యం సమర్పించారు. శ్రీ లలితామాత ఆలయంలో ఎక్కడ లేని విధంగా 108 శ్రీ చక్రాలు ప్రతిష్టించగా ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలిత సాహస్ర నామ పారాయణం చేసి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.

**- శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో...**

చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు. జగిత్యాల పట్టణ చింతకుంటలోని శ్రీ



సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ఈ కార్యక్రమములో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, పాంపట్టి రవీందర్, మార కైలాసం, రాజేశం, రమేష్ రెడ్డి, ప్రభాకర్, ఉటూరి కళ్యాణి, అర్చన, పాంపట్టి సులోచన, మహేందర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల, చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయశ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్పలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. తరవాత విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించడమే కాకుండా, బోర్డుపై రాయించి వారి బోధన స్థాయిని అంచనా వేశారు.అనంతరం పాఠశాల కిచెన్‌ను పరిశీలించి, వంటగదిలో శుభ్రత, ఆహార నాణ్యతపై దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని ప్రశ్నిస్తూ తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాము, ఎంఈఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ స్వర్ణకార సంఘ వ్యాపారులతో అవగాహన సదస్సు

**- డిఎస్పి రాములు**

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ స్వర్ణకర సంఘం,వ్యాపారులతో శుక్రవారం రోజు డిఎస్పీ ఏ.రాములు ఆధ్వర్యంలో అవగాహణ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సదస్సులో భాగంగా సూర్యాపేట జ్యువలరీ షాపులో జరిగినటువంటి దొంగతనాల గురించి మన కోరుట్ల పట్టణంలో ఉన్న జ్యువలరీ షాపు వాళ్లకు వివరించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు-సూచనలను తెలియజేశారు. ముఖ్యంగా సెక్యూరిటీ బాగుంటేనే వాళ్ళ వ్యాపారం అంతా బాగుంటుందని, దానికి ప్రతి ఒకరు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ బాబు,ఎస్సై చిరంజీవి, సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- తహసిల్దార్ వహదిద్దీన్**

**సూర్య సారంగాపూర్**



పాఠశాల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసిల్దార్ వహదిద్దీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరి భా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష కాలం సందర్భంగా విధిగా శానిటేషన్ చేయాలని సిబ్బందికి సూచించారు.పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించడమంతో వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.వర్షాకాలం లో రోగాలు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు వహించాలని సిబ్బందికి సూచించరు.ఆయన వెంట మండల వైద్యాధికారి డాక్టర్ రాధ రెడ్డి, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎంపీఓ సలీం, సిహెచ్ఓ కుద్దుస్, సూపర్వైజర్ భారతి,ఆరోగ్య కార్యకర్త మమత,స్పెషల్ ఆఫీసర్ వీణ ఉన్నారు.

## కోటిలింగాల పార్వతీ కోటేశ్వర స్వామీ ఆలయ నూతన కమిటీ నియామకం

**సూర్య ఎండపల్లి**



వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయ కమిటీ చెర్మన్‌గా పుదారి రమేష్‌ని నియమించడం జరిగింది. ఈ నియామకపు పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియామకానికి సహకరించిన, రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి, ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డికి మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి కి మండల కాంగ్రెస్ నాయకులకు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలియజేశారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల ధరఖాస్తులకు చివరి తేదీ సెప్టెంబర్ 30

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



2025-26 వ విద్యా సంవత్సరమునకు గాను జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఎస్సి, ఎస్టీ, బిసి, ఓసి, మైనారిటీ విద్యార్థులు కాలేజీలలో అన్ లైన్ స్కాలర్ షిప్ ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 1 నుండి సెప్టెంబర్ 30 వరకు గడువు వుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే. రాజ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జగిత్యాల జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు తెలియ చేయాలన్నారు. ఈ అవకాశాన్ని జగిత్యాల జిల్లాలోని కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఈ పాస్ వెబ్‌సైట్ http://telanganaepass.cgg.gov.inలో అన్‌లైన్ స్కాలర్ షిప్‌లకై ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## పురుగు మందులు విక్రయాలు నిలిపివేస్తూ ఉత్తర్వులు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేయడం జరిగింది. ఎరువులు పురుగుమందుల విక్రయాలకు సంబంధించి రికార్డులను రసీదులను పరిశీలించడం జరిగింది. రైతులకు వారు సాగు చేస్తున్న విస్తీర్ణాన్ని బట్టి మాత్రమే ప్రస్తుత అవసరానికి తగ్గట్టుగా యూరియా విక్రయించాలి అని సీజన్‌కి సరిపడా యురియాని విక్రయించకూడదు అని సూచించడం జరిగింది. పురుగు మందులు,కలుపు మందుల విక్రాలకు సంబంధించి రికార్డు మైంటైన్ చేయకపోవడం వలన తాత్కాలికంగా 21 రోజులపాటు పురుగు మందూలకి విక్రయాలు చేపట్టకుండా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. రైతులు కూడా యూరియా అవసరం మేరకే కొనుగులు చేసి సహకరించాల్సిందిగా సూచించడం జరిగింది.

## మండలంలోని కళాశాలలను సందర్శించిన మండల అధికారులు

**సూర్య-కథలాపూర్**



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, హాస్టల్‌లను తహసీల్దారు వినోద్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సింధూజలు సందర్శించారు.సీజనల్ వ్యాదులు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. తహసీల్దారుతో కలిసి హాస్టల్ గదులు, వంట గది, స్టోర్ రూం, బాత్ రూమ్‌లను తనిఖీ చేసి వార్డెన్ కు తగు సూచనలు అందజేశారు.ఈ సంధర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ అచ్యుత్ రాజ్,ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీధర్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అభిషేక్, ఎ ఎన్ ఎం శిరీష, ఆశా కార్యకర్త దేవిక తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను జిల్లా మరిది మేరకు తాము పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కొంతమందికి ఆధార్ కార్డు



లేదని ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రతి మండలంలో స్పెషల్ క్యాంపెయిన్ చేపట్టి విద్యార్థులకు ఆధార్ కార్డు జారీ చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ గుర్తు చేశారు. సీ గ్రేడ్ విద్యార్థుల కోసం ప్రత్యేక వర్క్ బుక్స్, స్పెషల్ టీచింగ్ ప్లాన్ తయారు చేయాలని, హై స్కూల్‌లో ఇంగ్లీష్ చదవడం రాని పిల్లల కోసం ప్రతిరోజు గంట సేపు ప్రత్యేకంగా తరగతుల నిర్వహించి కనీస విద్యా ప్రమాణాలు నేర్పించాలి, అంగన్ వాడి కేంద్రాల పిల్లల ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని, ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ఏర్పాటు చేయాలి వంటి సలహాలను ఉపాధ్యాయులు అందించారు. ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్ మినహాయించి మిగిలిన నాన్ అకాడమిక్ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్‌లో నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సర్వే ప్రకారం 9వ తరగతి పిల్లలు మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టులలో చాలా మంది వెనుకబడి ఉన్నారని, ఉన్నత పాఠశాలలో బోధన పద్ధతులు ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో మిడ్ డే మీల్స్ యాప్ ద్వారా వివరాల నమోదు చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థపై

# హెచ్.ఆర్.సిలో కేసు నమోదు

**సూర్య, సెంటినరీ కాలనీ**

హైదరాబాదులోని హ్యూమన్ రైట్స్ కమిషన్ (హెచ్. ఆర్. సి.)లో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ పైన కేసు నమోదు చేయించడం జరిగిందని సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు. గత 30 సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం చెల్లిస్తున్న డబ్బులతో లక్షల కోట్ల రూపాయలను దోచుకు తింటుందని, కానీ ఈ సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కనీసం ఈ.ఎస్.ఐ,-ఈ.పి.ఎఫ్. చెల్లించడం లేదని తెలిపారు. స్వచ్ఛంద సేవా ముసుగులో సింగరేణి యాజమాన్యం వద్ద నుంచి ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ కోట్ల రూపాయలను దోచుకుంటుందని, పైగా మాది స్వచ్ఛంద సంస్థ అని సింగరేణి యాజమా



న్యాన్ని కార్మికులను ప్రజలను మోసం చేస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం ఒక్కొక్క సులభ్ కాంప్లెక్స్‌కు రూ.25000/- చెల్లిస్తే అందులో నుంచి కార్మికుని వేతనం రూ.15000/-, ఇతర ఖర్చులకు రూ.2000/- ఖర్చు అయినప్పటికీ మిగతా 8000 వేల రూపాయలు ఒక్కొక్క సులభ్ మీద మిగులుతుందన్నారు. ఈ విధంగా సింగరేణిలో 213 సులబ్ కాంప్లెక్స్‌లను సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ మెయింటెనెన్స్ చేస్తుందని తెలిపారు. సంవత్సరానికి కొన్ని కోట్ల రూపాయలను ఆర్జిస్తుందన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అగ్రిమెంట్‌ను రద్దు చేసి వర్కర్స్‌కి ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేసే ఏజెన్సీకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

## సబ్బితం జలపాతం అభివృద్ధికి 6 కోట్లు కేటాయింపు

### - కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని సబ్బితం జలపాతం అభివృద్ధికి ప్రభుత్వం 6 కోట్లు కేటాయించటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చంద శంకర్ ఆధ్వర్యం లో గ్రామస్థులతో,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేస్తూ భానసంచాలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు, పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణా రావు, జిల్లా మంత్రి శ్రీధర్ బాబుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చంద శంకర్ మాట్లాడుతూ మాట ఇచ్చి సంవత్సర కాలంలోనే జలపాతం అభివృద్ధికి 6 కోట్లు నిధులు మంజూరు చేయటం గొప్ప విషయమని అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే నిధులు మంజూరు ఇప్పించడం ఎమ్మెల్యే విజయరణ రావుకు మాత్రమే సాధ్యమైందని అన్నారు. ఈ విషయంలో గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్,యూత్ కాంగ్రెస్ నాయకుడు కందుల అశోక్,నాయకులు నూనె రమేష్,సుద్దాల సతీష్,గంకిడి నారాయణ, మాదాసి రాజయ్య, చుంచు రాములు,కళ్లేపల్లి కిష్టయ్య,గాజుల అశోక్, మేడిపల్లి సంపత్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) ను సన్మానించిన జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నూతనంగా సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్)గా నియమితులైన బి. వెంకన్నజాదవ్ (ఐ.ఆర్.టి.ఎస్)ని గోదావరి ఖని లోని బంగ్లాస్ నందు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, అధికారులు శాలువాతో సన్మానించి పూల బోకే అందించారు. అనంతరం వారు ఆర్జీ ఏరియా జనరల్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో జిఎంలు బండి వెంకటయ్య(ఆర్జీ-2), డి.లలిత్ కుమార్ (ఆర్జీ-1), నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు,



క్వాలిటీ డిప్యూటీ మేనేజర్ సుభాష్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పూర్ నేత్రదాత నరేష్ సంస్మరణ సభ

**సూర్య ఎలిగేడు**

మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన ముద్రవేణి నరేష్ సంస్మరణ సభకు సదశాయ పౌండేషన్ ప్రతి




నిధులు హాజరై కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. నరేష్ నేత్రాలు ఇద్దరు అందులకు చూపును ప్రసాదించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నరేష్ బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ హర్షనపెల్లి వెంకటేశ్వర్ రావు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, గాజర్ల రవి, రమేష్, వాసు, క్యాతం మల్లేశం, మెరుగు సారంగం, బాలసాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవ పూర్ రైతువేదికలో ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో డీలర్లకి, వ్యవసాయ శాఖ సిబ్బందికి నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక 45 కిలోల యూరియా బస్తాకి సమానమని, పనిచేసే సామర్థ్యం నానో యూరియాకు ఎక్కువగా ఉంటుందని,సులువుగా వివిధ రకాల పురుగు మందులు,నానో డిఏపి నానో యూరియా కూడా నానో జింక్‌తో పాటు కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలియజేశారు. రైతు 30 రోజుల తర్వాత నానో యూరియాను వాడుకోవచ్చని నానో యూరియా డ్రోన్ల ద్వారా కానీ చేతి పంపుల ద్వారా గాని పిచికారీ చేసుకోవచ్చని, ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువగా ఉంటుంది కాబట్టి ఖర్చు కూడా ఆదా అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు శ్రీనాథ్, పెద్దపల్లి, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, ఎలిగేడు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా కట్టెకొల సంపత్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా కట్టెకొల సంపత్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా భూదారపు రాజయ్య, కోశాధి, కారిగా కట్టెకొల మల్లేష్ ఎన్నికయ్యారు. వారిని స్థానిక నాయకులు తుల రాయమల్లు, కట్టెకొల శేఖర్, సుంక రాజయ్య, బండారి లింగయ్య, కట్కూరి శంకరయ్య, సుంక నడిపి రాజయ్య, గుడెల్లి కిరణ్, కట్టెకొల సదానందం, గుడ్ల రమేష్, బూర్ల రాకేష్, బుదరపు రాజు, తదితరులు వారిని ఘనంగా సన్మానించారు.

## ఇన్ పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల పంపిణీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దేశీయ శిక్షణ పూర్తి చేసుకున్న ఇన్ పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. 2023-24 సంవత్సరానికి గాను దేశీ శిక్షణ కార్యక్రమంలో ఒక్కో బ్యాచ్‌లో 40 మళ్లీ చొప్పున రెండు బ్యాచ్‌లలో 80 మంది ఇన్ పుట్ డీలర్లకు మార్చి 15, 2024న శిక్షణ ప్రారంభమైందని అన్నారు. 48 వారాలపాటు అందించిన శిక్షణ కార్యక్రమంలో ఇన్ పుట్ డీలర్లకు 40 వారాల పాటు తరగతి గదిలో థియరీ నేర్పించడం, 8 వారాల పాటు క్షేత్ర స్థాయి సందర్శనలు కోర్సులో భాగంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఫైనల్ పరీక్ష మార్కుల ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నేడు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఇన్ పుట్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపించారు అందరికీ అండగా ఉంటా

## - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

ఆదరించి గెలిపించారు అందరికీ అండగా ఉంటానని నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో రేణుక ఎల్లమ్మ ఆలయం దగ్గర జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రాయికల్,మహితాపూర్‌కి చెందిన 80 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్లను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేసారు.ఈ





కార్యక్రమంలో భాగంగా ముందుగా రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.గౌడన్నలకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య కిట్ల పంపిణీ చేపట్టారనీ, గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని పలు పరమార్శలలో సమస్యలు దృష్టికి వచ్చాయని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు. రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలనీ గీత కార్మికులకు సూచించారు. రాయికల్ ఎక్సైజ్ సర్కిల్ ధర్మపురి నుండి జగిత్యాలకు మార్చడం జరిగిందనీ అన్నారు. రాయికల్ పట్టణం అభివృద్ధికి రూ.20 కోట్ల వరకు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారినీ సునీత, ఎక్సైజ్ సి ఐ సర్వేశ్వర్,పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి,రాజీ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, గౌడ సంఘం అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీకాంత్ విఠల్,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,గంగారెడ్డి, పడిగేల రవీందర్ రెడ్డి,నారాయణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్,అనుపురం శ్రీనివాస్ గౌడ్, రాజేశంగౌడ్, అధికారులు,గౌడ సంఘం నాయకులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా

**సూర్య మెట్‌పల్లి**

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్పితే బయటకు వెళ్ళకూడదని కోరారు. వరద



ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్‌ఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హఫీజ్, షాహిద్ హుస్సేన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీస్కూల్ ఆక్టివిటీస్‌తో చిన్నారులకు మెరుగైన మేధాశక్తి

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ

**సూర్య బీర్పూర్**

ప్రీస్కూల్ యాక్టివిటీస్‌తో చిన్నారి పిల్లలకు మెరుగైన మేధాశక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ అన్నారు. శుక్రవారం ధర్మపురి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బీర్పూర్ మండలం చిత్రవెనిగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో కలర్స్ థెరపీ పరిచయ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు కలర్ను పిల్లలకు ఎప్పటికీ గుర్తుండకై కలర్స్ థెరఫీ పరిచయంకై పిల్లలు టీచర్లు అందరూ ఎరుపు రంగు దుస్తులు ధరించికొని ఎరుపు రంగులో ఉన్నా పండ్లు, కూరగాయలు, వివిధ రకాల



ఎరుపు రంగు వస్తువులతో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ శ్రావణమాసం మొదటి రోజున అమ్మవారి పూజ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందదాయకం అని అన్నారు. శ్రావణ మాసం ప్రారంభంలోనే పిల్లలు, తల్లులు తగు జాగ్రత్తలు పాటించాలని వాతావరణంలో మార్పులు ఏర్పడి వర్షాల ప్రభావంతో కలుషిత నీరు, దోమలు, క్రిములతో అనారోగ్య పరిస్థితిలకు ఎక్కువ దారితీస్తుంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలకు గోరువెచ్చని నీళ్లను త్రాగించాలి అదేవిధంగా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి అని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో ప్రతినెల ప్రణాళిక ప్రకారం సిలబస్ నిర్దేశించి వారికి మంచి ఆహారతో పాటు ప్రీ స్కూల్ విద్యను నేర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లివిన్ కుమార్, ఆదిత్య రాజ్, అంగన్వాడీ టీచర్లు సీతు బాయీ, హనుమక్క, సుమలత, అంగన్వాడి ఆయాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## తడి, పొడి హానీకర చెత్త లపై మహిళా సంఘాల సభ్యులకి ఎరువు తయారీపై అవగాహన

**సూర్య కోరుట్ల రూరల్**

పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు ను కోరుట్ల మున్సిపల్ పరిధిలోని దంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న బయో మైనింగ్ విధానం గురించి తెలపడం జరిగింది. ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వకుంటే జరిగే అనర్థాలను వివరించడం జరిగింది. డి.ఆర్.సి.సి డ్రై రీసోర్స్ కలెక్షన్స్ సెంటర్‌నీ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలియజేస్తూ తడి చెత్త నుండి ఎరువుల తయారీ గురించి,పొడి చెత్తను



డి.ఆర్.సి.సిలో ఏ విధంగా వేరు చేస్తారు. పొడి చెత్తను రీసైక్లింగ్‌కు ఏ విధంగా పంపిస్తారు అనే విషయం పైన మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ, అకౌంటెంట్ ఆఫీసర్ శివ, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి ,సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,టీ.ఎం.సి శ్రీరామ్, సి.ఓ లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు ఉచితంగా టీ షర్ట్ టై బెల్ట్ పంపిణీ

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కొండాపూర్ గ్రామనికి చెందిన రాష్ట్ర ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గురువా రెడ్డి, కాంగ్రెస్ పిసిసి మెంబర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ డి రాజిరెడ్డి, దాతల సహాయంతో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామచంద్రం,ప్రధానోపాధ్యాయులు చుక్క మల్లికార్జున్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, గ్రామ ప్రజలు, మాజీ ఉప సర్పంచ్‌లు వెంకటస్వామి, కుమార స్వామి, మన్నె జితేందర్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు ప్రణీత లావణ్య, సత్తయ్య, కిషోర్ రవీందర్, పాల్గొన్నారు.

## వృద్ధుల సంరక్షణకు ఆర్డీవో ఆదేశాలు

**సూర్య జగిత్యాల అర్బన్**



కొడుకులు,కోడళ్లు తమను పోషించక పోగా, తమ పేరు మీద పట్టా ఉన్న 10 ఎకరాల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సారంగపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన వృద్ధ తల్లిదండ్రులు కస్తూరి రాజం,యశోదలు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సాయంతో ఆర్డీవో మధుసూదన్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కొడుకులు నాగరాజు,వెంకట రమణలు ప్రతి నెల తల్లిదండ్రుల పోషణకు చెరి రూ.3 వేలు ఇవ్వాలని,ఆ తల్లిదండ్రులకు తమ స్వగృహంలోనే నివసించుటకు,కుమారుల నుంచి తగు రక్షణ కల్పించాలని సారంగపూర్ పోలీసు స్టేషన్ ఎస్.ఐ.కి,తహసీల్దార్‌లకు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు. ఆ వృద్ధ తల్లిదండ్రుల వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి, ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్ , వేముల దేవరాజం తదితరులున్నారు.

## డి టి ఎఫ్ సభ్యత్వ నమోదు

**సూర్య - కథలాపూర్**



డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా కౌన్సిలర్ పులికాంత శశిధర్‌లు శుక్రవారం పలు గ్రామాల పాఠశాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంధర్భంగా వారు ఉపాద్యాయ సమస్యలను తెలుసుకొని పలువురు ఉపాద్యాయులకు సభ్యత్వం అందజేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల నాయకులు కృష్ణ రావు, సంజీవరెడ్డి ఉన్నారు.

## ఆవాస విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సేవా భారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద, దళిత విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వాల్మీకి ఆవాస విద్యార్థులకు యశస్వి ఎలక్ట్రానిక్స్ అధినేత కోటగిరి శ్రీనివాస్-మంగ దంపతులు పాఠశాల యూనిఫార్మ్ అందజేశారు. శ్రీనివాస్ తల్లి వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆవాసంలోని 65 మంది విద్యార్థులకు రూ.50,000 విలువచేసే దుస్తులను కోటగిరి రామేశ్వర్, కోటగిరి యశస్వి-శ్రావ్య, దంపతులు శుక్రవారం ఆవాసంలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి ఆవాసం కార్యదర్శి నందెల్లి మదన్మోహన్ రావు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసి వాల్మీకి ఆవాసంలో ఉచిత విద్య, వసతి తో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. సమాజంలోని దాతల సహకారంతో ఆవాస విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. కోటగిరి యశస్వి మాట్లాడుతూ విద్యార్థులు తమ ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవాస సభ్యులు ఎన్నమనేని అశోక్ రావు, సంపూర్ణ చారి, హరీష్, వెంకటేశ్వర రావు, సత్యం, ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే పేదోళ్ల ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

## - పది ఏళ్ళ కాలంలో ఒక్క రేషన్ కార్డు పంపిణీ చేయని గత ప్రభుత్వం

## - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. కార్యక్రమంలో మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు పంపిణీ చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం సామాన్యులను ఇబ్బందులకు గురిచేయగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడింది అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తుంది అన్నారు.మనకు రేషన్ కార్డు ఉంటే ఏ ప్రభుత్వ పథకానికైనా మనం అప్లై చేసుకోవడానికి వీలుంటుంది. అసలు రేషన్ కార్డు లేకుంటే మన ఏ స్కీమ్ కూడా అర్హులు, ఐతమ, కామా



అప్లై కూడా కనీసం చేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఉంటుంది. అని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన సప్లై మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి, సుదీర్ఘంగా చర్చించి రేషన్ కార్డులని నిరంతర ప్రక్రియ, ఎవరు అప్లై చేసుకున్న మనం కచ్చితంగా రేషన్ కార్డు అందించాలని చెప్పిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకొని ఇవ్వాలా రాష్ట్రమంతట రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలైంది అన్నారు. గతంలో ఒక్క అమ్మాయికి పెళ్లి అయితే, తల్లి వాళ్ల ఇంటి నుంచి అత్త వాళ్ళ ఇంటికి పోతే కూడా ఏళ్ళు తరబడి రేషన్ కార్డులో పేరు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారు. పుట్టిన చిన్న పిల్లలు ఇప్పటివరకు కనీసం రేషన్ కార్డు లేక ఇబ్బంది పడ్డారు. అందుకోసమే రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం ఉండాలని, ఈ రేషన్ కార్డు తోనే ఇందిరమ్మ ఇల్లుకాని, పింఛన్లు కాని,ఏ ప్రభుత్వ పథకమైన అప్లై చేసుకోవచ్చని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడమే తమ ముఖ్య లక్ష్యమని అన్నారు.నాడు వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చింది. మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తున్నాం అన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతిలోకి వెళ్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రంలో నూతనంగా మంజూరు అయిన 1714 రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్,ఆర్డీవో మధుసూదన్,ఎమ్మార్వో కిరణ్,ఎంపీడీఓ స్వరూప,చొప్పదండి ఏయంసి ఛైర్మన్ కొత్తూరి మహేష్,మల్యాల ఏయంసి వైస్ ఛైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ప్యాక్స్ ఛైర్మన్లు మేనేని రాజనర్సింగరావు,ఐంద రవీందర్ రెడ్డి, చిలువేరి నారాయణ గౌడ్, గాజుల అజయ్ గౌడ్, పిడుగు ప్రభాకర్ రెడ్డి, సింగిరెడ్డి వినోద్ రెడ్డి, అజయ్ రెడ్డి, రాజేందర్, రాజేష్, శ్రావణ్, నాగార్జున, సత్యం, సతీష్, మల్లేశం, ప్రసాద్, రవి,చిరంజీవి, గణేష్ చారి, చింటూ, అంజయ్య, మహేందర్, స్వామి చారి, రవి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27న 'జ్ఞాపకాల ఊరేగింపు' పుస్తకావిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

ఈ నెల 27వ తేది ఆదివారం రచయిత, జర్నలిస్ట్ ఆవునూరి సమ్మయ్య రాసిన "జ్ఞాపకాల ఊరేగింపు" పుస్తకావిష్కరణ కార్యక్రమం హుజురాబాద్ పట్టణంలోని వివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్నట్లు న్యాయవాది, కవి ముక్కెర రాజు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్. వేణుగోపాల్, సాహితివేత్తలు డాక్టర్ ఎస్. తిరుపతయ్య, పుప్పాల శ్రీరాం, డాక్టర్ విప్లవ్ దత్ శుక్లా, హుస్సేన్, కందుకూరి అంజయ్యలు హాజరవుతారని అన్నారు.పుస్తకావిష్కరణ సభకు సాహిత్య సృజనకారులు, కళాకారులు, సాహిత్యాభిమానులు, సామాజిక ఉద్యమకారులు, ప్రజాసంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.


### పాస్ పోర్ట్ పోయినది

నా యొక్క పాస్ పోర్ట్ నం N4230966 కలది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామం నుండి జగిత్యాల వస్తుండగా మార్గమధ్యంలో పాస్ పోర్ట్ పోయినది దొరికిన వారు ఈ నెంబర్ కి కాల్ చేసి అప్పగించగలరు.తూడి సతీష్ S/O తూడి రవి, M/O కొమురవ్వ H NO: 3-62 గ్రామం: నల్లగొండ, పోస్ట్ తిప్పయ్యపల్లి, మండలం: కొడిమ్యాల, జిల్లా: జగిత్యాల పిన్ కోడ్ 505501 తెలంగాణ.

**ఫోన్ నం 9121420114**

### CHANGE OF NAME

No.2624859F SEP CHINTALA VENKATESH Resident of Vill Stambampalli Mandal Dharmapuri District Karimnagar State Telangana -pin code 505526 have changed daughter name from Chintala saavdi to chintala mahira vide affidavit dt 25-07-2025.

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## షటిల్ కోర్టు ప్రారంభం

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును స్థానిక మండల విద్యాధికారి శ్రీనివాస్ ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాస్ పిడి బన్సీలాల్ కాంప్లెక్స్ సెక్రటరీ ముసుకు తిరుపతిరెడ్డి, మండల పిఆర్టియు అధ్యక్షులు కరుణాకర్, ఉపాధ్యాయ బృందం ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి,అశోక్, రవి, మురళీకృష్ణ, మైధిలి, విజయ దేవి, సంపత్ కుమార్, సిఆర్పి నరోత్తం, లచ్చమ్మ విద్యార్థిని విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా శ్రావణమాస ఆరంభోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



శ్రావణమాసం అనగానే పండుగ వాతావరణం వ్యాపిస్తుందని, ఈ మాసం అత్యంత పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో శ్రావణమాస ఆరంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి శ్రావణ మహోత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రావణమాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసమని మరియు మాసంలో అనేక రకాలైన పూజలు నిర్వహిస్తారని ముఖ్యంగా మహిళలు సౌభాగ్యం కోసం అనేక వ్రతాలు ఆచరిస్తారని తెలిపారు.తెలుగు సంవత్సరంలోని ఐదో మాసంగా పరిగణించబడుతున్న టువంటి శ్రావణమాసంలో విశిష్టంగా నాగుల పంచమి, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి వేడుకలను చాలా శోభాయమానంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తారని వారు చెప్పారు. అదేవిధంగా మహిళలు ప్రతి శుక్రవారం రోజున గౌరీ మాత వ్రతాన్ని ఆచరించడం వలన కుటుంబానికి అష్టైశ్వర్య కలుగుతాయని ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేయడమే కాకుండా ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో ప్రజా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య, కరీంనగర్**



హైదరాబాద్ గాంధీభవన్‌లో శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. గాంధీ భవన్‌లో ఇప్పటి వరకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తుండగా తాజాగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు ప్రతి రోజు ఇద్దరు ప్రజా ప్రతినిధులు గాంధీ భవన్‌లో అందుబాటులో ఉంటూ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. అందులో భాగంగానే మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం గాంధీ భవన్‌లో ప్రజల నుంచి అర్జీలు పత్రాలు స్వీకరించారు. సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు జంట నగరాల వాసులే కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు గాంధీ భవన్‌కు తరలి వచ్చారు. వారందరి నుంచి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి అర్జీలు అందుకున్నారు. ఒక్కొక్కరి నుంచి వినతిపత్రాలు తీసుకోవడమే కాకుండా వారి సమస్యలను ఫోన్‌లో సంబంధిత అధికారులు, మంత్రుల దృష్టికి తీస్తూ వాటి పరిష్కారానికి పాటుపడ్డారు.

## చలో గోవా పోస్టర్ ఆవిష్కరణ చేసిన బీసీ మహిళా సంఘం

**సూర్య, కరీంనగర్**

ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిలభారత జాతీయ ఓబీసీ 10వ మహాసభను విజయవంతం చేయాలని బీసీ మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని పిలుపునిచ్చారు. అనంతరం సంతోషిని మాట్లాడుతూ కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ పిలుపుమేరకు మహిళా సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ దుర్శేడ్ గ్రామంలో చేశామని తెలిపారు. ఓబిసి మహాసభ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపారు ఓబిసి మహాసభ విజయవంతం చేయాలని 42 శాతం అసెంబ్లీలో ఆమోదం పొందిన ఓబిసి రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్తో జాతీయ ఓబిసి మహాసభలో అనేక తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. మహాసభకు బీసీలు తరలివచ్చి మేమెంతో మాకంత, హాలో బిసి దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరంచుదాం అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యులు బిపి మండల్ దే సందర్భంగా ఆగస్టు 7న గోవా రాష్ట్రంలో అఖిలభారత జాతీయ ఓబిసి పదవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళ ఉపాధ్యక్షురాలు వీరగోని వరలక్ష్మి, భారతి, అరుణ, అనిత, భాగ్యలక్ష్మి, సులోచన, రాజేశ్వరి, శ్రీమతితో పాటు మహిళలు పాల్గొన్నారు.



## రైతులకు అవగాహన సదస్సు

**సూర్య, గన్నేరువరం**



గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో కేంద్ర వ్యవసాయ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పలు పంటలపై సలహాలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ఎరువుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ ఎరువులపై దృష్టి పెట్టాలని రైతులకు తెలియజేశారు. ఎరువులు తగిన మోతాదులో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో కిరణ్మయి, ఏఈవో అనూష, కేంద్ర వ్యవసాయ అధికారులు వెంకటరెడ్డి, అన్నప్ప గౌడ్, బసవన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం అధ్యక్షుడు రాములుకు ఘన సన్మానం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండల రజక సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన మావురపు రాములు ఎన్నికైన సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాములును శుక్రవారం ఘనంగా సన్మానించారు.రజక కుల బాంధవుల సమస్యల పరిష్కారానికి రాములు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, నెరుమట్ల మల్లేశం, చుప్ప శ్రీనివాస్, తోడేటి దేవిడ్, పత్తిపాక నరేష్, గడమల్ల గంగారాం, పెద్ది రాజేందర్, కనుమల్ల రాజశేఖర్, బందారి అఖిల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# కొన..."సాగు" తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

**సూర్య, హుజురాబాద్**

నిరుపేద కుటుంబాలకు నెరవేరని కలగా ఉన్న గూడు ను నెరవేర్చే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం హుజురాబాద్ డివిజన్లో వివిధ కారణాలతో ఇండ్ల నిర్మాణాలు కొన...." సాగు "... తూ ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మొదట ఆసక్తిగా ఉన్నప్పటికీ వాటి నిర్మాణానికి అవసరమైన కంకర సిమెంటు సలాక ల రేట్లు అమాంతం పెరిగిపోవడం దీనికి తోడు నిర్మాణ పనుల్లో అవసరమయ్యే కూలీలు కూడా తమ రేట్లు పెంచడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురు కావడంతో వాటి ప్రభావం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై పడిందని చెప్పవచ్చు. ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయలకు తోడు మరో ఆరు ఏడు లక్షలు అవసరమవుతుండడంతో అదనంగా డబ్బులు ఉన్నవారు తొందరగా ఇండ్ల నిర్మాణం చేస్తుండగా , డబ్బులు ఇబ్బందులు ఉన్నవారు మాత్రం నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారు. దాంతో హుజురాబాద్ మండలంలో ఇండ్ల నిర్మాణం 33 శాతమే కనబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు విడతలవారీగా ఇస్తామని ప్రకటించింది. బేస్మెంట్



లెవెల్ వరకు పూర్తయి ఇప్పటివరకు లక్ష రూపాయలు ప్రభుత్వం ద్వారా తీసుకున్న వారు కొద్ది మంది మాత్రమే ఉన్నారు.

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు**

హుజురాబాద్ డివిజన్లోని జమ్మికుంట హుజురా బాద్ వీణవంక ఇల్లందకుంట మండలాల్లో మొత్తం 2544 ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేయగా, వాటిలో1669 మార్కింగ్ అయ్యాయి. హుజురాబాద్ మున్సిపాలిటీలో 324 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా మార్కింగ్ చేసినది 213 బేస్మెంట్ లెవల్ వరకు 55 మాత్రమే పూర్తయ్యాయి. హుజురాబాద్ మండలంలో 467 ఇండ్లు మంజూరు కాల వాటిలో 317 మాత్రమే మార్కింగ్ అయ్యాయి 83 డేస్మెంట్ లెవెల్ రూఫ్ లెవెల్ 7, స్లాబ్ లెవల్ 10 మాత్రమే పూర్తయ్యాయి. వీణవంక మండలంలో 614 ఇండ్లు మంజూరు కాగా 361 మార్కింగ్ అయ్యాయి వాటిలో 79 బేస్మెంట్ లెవెల్ రాగా రెండు రూఫ్ లెవెల్ 2, స్లాబ్ లెవెల్ 5, ఇల్లంద కుంట మండలంలో 344 ఇండ్లు మంజూరు కాగా 195 మార్కింగ్ అయ్యాయి వాటిలో బేస్మెంట్ లెవెల్ 55 , రూఫ్ లెవెల్ 4, స్లాబ్ లెవెల్ 1 పూర్తి అయ్యాయి. జమ్మికుంట మున్సిపాలిటీలో 351 ఇండ్లు మంజూరు కాగా వాటిలో 267 మార్కింగ్ కాగా 62 బేస్మెంట్ లెవెల్ పూర్తయ్యాయి.

### మెటీరియల్ ధరలు పెరిగాయి

**- ఎస్.అనిత**



ఇండ్ల నిర్మాణ పనులు చాలామంది చేస్తుండడంతో ఇదే అదనగా అవసరమయ్యే మెటీరియల్ ధరలు పెరిగాయని హుజురాబాద్ కు చెందిన సింగరవేణి అనిత అన్నారు.

### నిబంధనల ప్రకారం బిల్లుల చెల్లింపు.

**- ఏ.ఈ. రోజా**

మండలంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం ఆన్లైన్ చేసి బిల్లులు చెల్లిస్తున్నట్లు హుజురాబాద్ హౌసింగ్ ఏఈ రోజా తెలిపారు.

# ఆర్థిక వృద్ధి సాధించాలి... ఆదర్శంగా నిలవాలి

**- రైతులు మహిళా సంఘాల సభ్యులకు మద్దతుగా ఉండాలి - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- వన్ పల్లిలో గ్రామైక్య సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాల దుకాణం ప్రారంభం**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి యూనిట్లతో ఆర్థిక వృద్ధి సాధించాలని, మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద వీర్నపల్లి మండలం వన్ పల్లి గ్రామంలోని శ్రీ వర్షిని గ్రామైక్య మహిళా సమాఖ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయ దుకాణాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయ నున్నామని, ఇప్పటికే పలు దుకాణాలు ప్రారం భించామని వివరించారు. అనంతరం వన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్లోని తరగతి గదిలో విద్యార్థులకు వెలుతురు సక్రమంగా లేకపోవడం గమనించి, వెంటనే ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్వాడి సెంటర్ వంటగది వర్షానికి నీరు కురుస్తున్నందున పాఠశాలలో అదనంగా ఖాళీగా ఉన్న గదిలోకి మార్చాలని ఆదేశించారు. ప్రవేశాలు ఎందుకు తక్కువ ఉన్నాయి?ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు 30 మంది విద్యార్థులు మాత్రమే ఉండడం గమనించి అడ్మిషన్లు తక్కువగా ఉండడానికి గల కారణాలు ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయుల ను ఆదేశించారు. స్కూల్ లో గ్యాస్ కనెక్షన్ రాకపోవడం గమనించి వెంటనే గ్యాస్ కనెక్షన్ అందజేయాల్సిందిగా విద్యాధికా రులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి, గడ్డి మొక్కలు పెరగడం గమనించిన కలెక్టర్ వాటిని వెంటనే శుభ్రం చేయాలని పంచాయతీ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా ఉన్న దివ్యాంగురాలైన మహిళ తన ఇంటికి వెళ్ళేందుకు నాలా అడ్డుగా ఉందని, తనకు మంచినీటి కనెక్షన్ ఇవ్వలేదని, తన పురాతన పెంకుటిల్లు ఉన్నదని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.. నాలాపై సిమెంట్ దిమ్మెను ఏర్పాటు చేయాలని, దివ్యాంగురాలుకు నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. వన్ పల్లి ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులకు ఇలాంటి సమస్యలు ఉన్న పేదవారిని మరోసారి పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వీర్లపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్, సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై ప్రజలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అడిగి తెలుసుకున్నారు. వీర్నపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక ంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి గత నవంబర్ నెలలో శంకుస్థాపన చేసిన పనులు ఇంకా మొదలు పెట్టకపోవడం పై ఆర్ అండ్ బీ డీఈ కి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసు కున్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వీర్నపల్లి, మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలిం చిన కలెక్టర్ వీర్నపల్లి ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలకు ఇసుక, మట్టి అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి సమస్య ఉన్నదని కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓలు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ,రాకేష్, తిరుపతి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్ గ్రామస్తులు సీనియర్ నాయకులు కాంతయ్య, దేశరాజ కుమార్, రాజు నాయక్, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంత్రి అడ్లూరి పూజలు

**- అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి**

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాస ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పక్షాన సాధారంగా వారికి ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న ఆయనను వేద పండితులు అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం పక్షాన శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పట్టణంలోని అభివృద్ధి పనులలో భాగంగా శ్రీ నాగమయ్య దేవాలయం, శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలలో పూజలు నిర్వహించే పుట్టబంగారం స్థల మండపమును, కేఎన్ఆర్ షాపిం గ్ కాంప్లెక్స్ లను మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్య్ర కమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు జక్కు రవీందర్, దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎదులాపురం మహేందర్, బాదినేని వెంకటేష్, బొల్లారం పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్ రాపర్తి సాయికిరణ్ స్తంభంకాడి గణేష్, సంబెట తిరుపతి, ఒజ్జల సౌజన్య నరేందర్, దర్మపురి మార్కెట్ కమిటీ అధ్యక్షులు చిలుముల లావణ్య లక్ష్మణ్, దేవస్థానం మాజీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, జగిత్యాల డిఎస్పి రఘుచందర్, సీఐ రాంనర్సింహారెడ్డి, దేవస్థానం సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.



# శ్రీ మహాశక్తి దేవాలయానికి తరలివచ్చిన భక్తులు

**- ఘనంగా జరిగిన సామూహిక కుంకుమ పూజలు**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణం చైతన్యపురి లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. శ్రావణమాసం మొదటి శుక్రవారం నేపథ్యంలో దేవాలయానికి అశేష సంఖ్యలో మహిళలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజ లు నిర్వహించి, అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. సాయ ంత్రం వేళ సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. శ్రావణ మాసంలో వచ్చే శుక్రవారంకు ఎంతో విశిష్టత ఉండ డంతో, శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవికి చాలా ప్రీతికరమైన ఈ రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలోని అమ్మవార్లను పూజించడం వల్ల ఐశ్వర్యం, సౌభా గ్యం సిద్ధిస్తాయని మహిళ భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తు ంటారు. దేవాల యంలోని ముగ్గురు శక్తివంతమైన అమ్మవార్లను పూజిస్తే తమ కుటుంబం సుఖ సంతోషాలతో, ఐశ్వర్యంతో ఉంటారని శ్రీ మహాశక్తి దేవాలయానికి వచ్చే భక్తుల విశ్వాసం. శ్రావణ మాసంలో వచ్చే ప్రతి శుక్రవారం ఉదయం అమ్మవార్లకు అభిషేకం పూజలు, సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయి అని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# పురుగుల మందు తాగి యువకుడి మృతి

**సూర్య తిమ్మాపూర్**

మన్నెంపల్లి గ్రామానికి చెందిన ధరిపెల్లి అజయ్ ( 20) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలోని హొటల్ ను నడిపిస్తూ అతని తల్లిదండ్రులు జీవనం సాగిస్తున్నారు. వ్యక్తిగత కారణాలతో మనస్థాపానికి గురైన అజయ్ జూలై 21న మన్నెంపల్లి శివారులో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే 108 సాయం ద్వారా కరీంనగర్‌లోని ధృవ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతను జూలై 25 ఉదయం మృతిచెందినాడు.

# కార్గిల్ విజయ్ దివస్....

## - వీరుని శ్వాసలో విజయం పలికిన రోజు

కార్గిల్ విజయ్ దివస్ ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం కేవలం ఒక చారిత్రక సంఘటనను గుర్తు చేసుకోవడం మాత్రమే కాదు.మన భద్రత కోసం నిద్ర లేకుండా యుద్ధించిన వీర జవాన్ల త్యాగానికి మనం అర్పించే జీవితాంతపు నివాళి.దేశం కోసం ప్రాణాలర్పించిన తండ్రుల కథలు పిల్లల చెవుల్లో చెబుతూ దేశభక్తిని వారిలో నాటాల్సిన బాధ్యత.సైనికుల త్యాగాన్ని తలుచుకుంటూ మనలోని బాధ్యతను మేలుకొలిపే ఆత్మ నినాదం.జులై 26 కేవలం ఒక తారీకు మాత్రమే కాదు ఇది భారతదేశ సమగ్రత కాపాడేందుకు వీర మరణం పొందిన కెప్టెన్ విక్రమ్ బాత్రా,లెఫ్టినెంట్ మనోజ్ నయ్యర్,గ్రెనేడియర్ యోగేందర్ సింగ్ యాదవ్, రైఫిల్ మ్యాన్ సంజయ్ కుమార్,మేజర్ రాజేష్ ఆదోహి,కెప్టెన్ మనోజ్ పాండే,లెఫ్టినెంట్ శివరామన్ వంటి 527 మంది సైనికుల అచంచలమైన త్యాగానికి నిలువెత్తు సాక్ష్యం.సమరయోధుల త్యాగం.త్యాగదనుల దేశభక్తి మరియు అఖండ ఏకత్వానికి ప్రతీక.మనదేశ సైన్యం చూపిన అపూర్వ వీరత్వానికి,శౌర్యానికి,దేశం పట్ల వారికున్న అపార ప్రేమకు గుర్తు.ప్రతి భారతీయుని హృదయంలో ఒక శాశ్వత జ్వాల. కాశ్మీర్ తో సహా అన్ని సమస్యలను శాంతియుత విధానంలో మాటలు,చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిబ్రవరి 21,1999 న



కుదిరిన భారత్ పాకిస్తాన్ ద్వైపాక్షిక లాహెూర్ శాంతి ఒప్పందాన్ని రెండున్నర నెలల వ్యవధిలోనే ఉల్లంగించి పాకిస్తాన్ ఆర్మీ మరియు ఉగ్రవాదులు కార్గిల్ ప్రాంతంలోని భారత భూభాగాలలోకి చొరబడి ఎత్తైన శిఖరాలను ఆక్రమించారు.ఈ దాడులను అడ్డుకునేందుకు భారత 1999 మే 3న ప్రభుత్వం ఆపరేషన్ విజయ్ ప్రారంభించింది.కార్గిల్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి మొదలైన యుద్ధం 60 రోజులపాటు అత్యంత కటిక చలిలో మంచు పర్వతాల్లో భారత సైన్యం వీరోచితంగా పోరాడి జులై 26 నాటికి టోలోలింగ్,టైగర్ హిల్ రేంజ్,ముస్కో వ్యాలీ, బటాలిక్ సెక్టార్,ద్రాస్ వంటి పాక్ ఆక్రమిత భాగాలను తిరిగి స్వాధీనం చేసుకుంది.ఇట్టి విజయానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 26ను కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటాము.విజయం అనంతరం కెప్టెన్ విక్రమ్ బాత్రా ఏ దిల్ మాంగే మోర్ అన్న నినాదాన్ని విజయ సందేశంగా అందించిన సందర్భం సమస్త భారత ప్రజల మనసులను ఉప్పెనంత ఉద్విగ్నమై ఉప్పొంగించింది. వైపరీత్యాన్ని లెక్క చేయకుండా తోటి సైనికుని రక్షించేందుకు ప్రాణాలు పణంగా అర్పించిన ఆయన పోరాటం తండ్రికి గర్వం,తల్లికి కన్నీరు,దేశానికి విజయకేతనం. కార్గిల్ విజయ్ దివస్ నిర్వహణ లివీరులు మరణిస్తారు – కానీ మరువబడరులి అన్న మాటకు నిలువెత్తు సాక్ష్యం.నిర్వహణతో యోధుల త్యాగానికి కృతజ్ఞత తెలిపే ఒక దారి తెరువబడుతుంది.భవిష్యత్ తరం వీరత అంటే ఏమిటో తెలుసుకుంటుంది.ఓ చిన్న పిల్లాడికి దేశభక్తి అంటే ఏమిటో అర్థం అవుతుంది.ఓ సగటు విద్యార్థికి స్వేచ్ఛ వెనుక ఉన్న పోరాటం గమనించేందుకు మార్గం కలుగుతుంది.ఓ తల్లి తన బిడ్డను జవాన్ చేయాలన్న గౌరవాన్ని పెంచుతుంది.మనలోని



ప్రతి పౌరుడిలో నేను దేశానికి ఏం చేయగలను అన్న ప్రశ్నను మెల్కొలుపుతుంది.దేశం కోసం ప్రాణాలు ఎవరు ఇచ్చారో ఎందుకు ఇచ్చారో అవగాహన కలుగుతుంది.జాతిగా మనల్ని మనమే మెరుగుపరచుకోవాలన్న ఆలోచనలను జాగృతం చేస్తుంది.దేశభక్తి మాటలలో కాక చర్యల్లో ప్రతిబిమించాలన్న సంకేతాన్ని అందిస్తుంది. దేశభద్రతపై మనకున్న చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. కార్గిల్ యుద్ధం భారతదేశానికి ఒక సైనిక విజయం మాత్రమే కాదు,అది భారత నైతికతను ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకై చేసిన ధైర్యవంతమైన ఒక ప్రయత్నం,వ్యూహాత్మక మేలుకొలుపు,జాతీయ ఐక్యతకు మార్గదర్శక ఘట్టం.ఇది భారతదేశం మానవతా విలువల్ని పాటిస్తూ శాంతికి ఎంత విలువనిస్తుందో ఈ యుద్ధం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పింది.భారతదేశం కోరుకునే శాంతి బలహీనత కాదు బలమైన ఒక నిర్ణయం.జాతీయ భద్రతకు బలమైన సైన్యం కావాలి కానీ మానవతకు బలమైన హృదయం కావాలి అన్న సందేశాన్ని ప్రపంచానికి భారత్ అందించింది.వీరుల రక్తంతో సిద్ధించిన ఈ విజయం ప్రతి భారతీయుడి హృదయంలో అజరామం చైతన్యంగా నిలవాలి.ప్రతి తరం వీరుల త్యాగాన్ని గుర్తుంచుకొని నిబద్ధంగా దేశం కోసం పనిచేయాలి.ఇదే మనం అమరవీరులకు అందించే అసలైన నివాళి.

**- ముల్కల కుమార్**
**(సూర్య దిన పత్రికకు ప్రత్యేకం)**




## కలెక్టరేట్‌లో ఆకట్టుకున్న టెడ్ ఎడ్ టాక్స్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో పారమిత విద్యాసంస్థలు జిల్లా కలెక్టర్ కార్యాలయం భాగస్వామ్యంతో నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్స్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గతంలో సంతకం చేసిన ఎంవోయూ మేరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా టెడ్ వేదికపై మాట్లాడే శిక్షణ ఇస్తున్నారు.ఇప్పటికే ఆరుగురు ప్రభుత్వ విద్యార్థుల టెడ్ టాక్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రచురితమయ్యాయి. ఈ రోజు జడ్పీహెచ్ కొత్తపల్లి, చల్లూరు, ఘర్షకుర్తి, గంగాధర్ పాఠశాలల విద్యార్థులు టెడ్ వేదికపై తమ ప్రతిభను చూపించారు. అలాగే పారమిత పాఠశాలల విద్యార్థులు కూడా విశేషంగా ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, టెడ్ టాక్స్ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, భావ వ్యక్తీకరణ సామర్థ్యం పెరుగుతోందని, కరీంనగర్ టెడ్ క్లబ్ రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక స్థానం సంపాదించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నృత్య, సంగీత కార్యక్రమాలు సభికులను అలరించాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన నరేంద్ర విద్యార్థులు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం లక్మి దేవిపల్లి గ్రామం నరేంద్ర విద్యాలయం విద్యార్థులు అనాథ పిల్లలకు శుక్రవారం ఆర్థిక సహాయం చేశారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖానికి చెందిన బాలల సంరక్షణ సంస్థ ప్రతినిధులు పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించగా విద్యార్థులు, తల్లితండ్రుల సహకారం తో 9వేల 8వందల 50 రూపాయలు సంస్థ ప్రతినిధులకు అందించినట్లు పాఠశాల కారస్పాండెంట్ గుజ్జుల గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ విరాళాల సేకరణ ద్వారా విద్యార్థులకు సామజిక బాధ్యత తెలుస్తుందని అన్నారు. విరాళాలు సేకరించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్ అందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం, అధ్యాపకులు,బాల సంరక్షణ సంస్థ ప్రతినిధులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తా

**- అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య,రాయికల్**




రాయికల్ పట్టణంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. పట్టణం లోని పటేల్ రోడ్ నుండి వీరాపూర్ రోడ్డు వరకు రూ.12.50 లక్షల వ్యయంతో వాటర్ సప్లై పైప్ లైన్ పనులకు,రూ.20 లక్షల వ్యయంతో డివైడర్ అభివృద్ధి పనులకు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.అలాగే రాయికల్ పట్టణ పద్మశాలీ సంఘం లో రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.9లక్షల విలువగల చెక్కులను,షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన రూ.4 లక్షల విలువగల 4 చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.పట్టణ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి రూ.6కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందని,దీనిలో భాగంగా పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,ఎంపిడిఓ చిరంజీవి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుతరావు,సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,విశ్వనాథం,మహేందర్ బాబు, వివిధ గ్రామాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## “సెల్ఫ్ రిలయంట్ ఇండియా” అంశంపై వ్యాస రచన పోటీ

**సూర్య కరీంనగర్ టౌన్**

ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (%TCS%) వారి ఆధ్వర్యంలో, శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్, కరినగర్ లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీకి అంశంగా Five things I do to build a self-reliant India (భారతదేశం స్వయం సమృద్ధి సాధించడం లో నేను చేయబోయే ఐదు పనులు) ను ఎంపిక చేయగా, విద్యార్థులు ఆంగ్ల భాషలో తమ ఆలోచనలు అద్భుతంగా వ్యక్తపరిచారు. మొత్తం 108 మంది విద్యార్థులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ఆలోచనా పరిపక్వత, భాషా నైపుణ్యం, దేశభక్తి స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపించాయి.సీనియర్ కేటగిరీ లో బొమ్మ సాయి శ్రేష్ఠ, గుంజి వైష్ణవి, గాజుల ఆశ్రిత, జూనియర్ కేటగిరీ లో మోర గ్రీష్మ, మంచికట్ల వెన్నెల మరియు చంద సాయి వ్యాస్ మొదటి మూడు స్థానాలలో నిలిచి బహుమతులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుంద, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- బిజెపి ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ కన్నం అంజయ్య**

**సూర్య పెగడపల్లి**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ, పథకాలను గ్రామల ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి పార్టీ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నం అంజయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రచారం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల్లో 80 శాతం నిధులు సమకూర్చినందుకే, గ్రామాలు అభివృద్ధి దశలో ముందుకెళ్తున్నాయని అన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి గెలిపించాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్, ఎన్నికల ఇంచార్జ్ కొమ్ము రాంబాబు, నేషనల్ సెన్సార్ బోర్డు మెంబెర్ పిల్లి శ్రీనివాస్ , దొనకొండ నరేష్, మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, సంకేటి రవీందర్ రెడ్డి, తోడిటి గట్టయ్య, కొత్తూరిబాబు, షేర్ అంజన్న, కోట మల్లేశం, వరదరామ, సాయిల తిరుపతి, గనంతల పరశు రాం, మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి, అజ్మీర తిరుపతి నాయక్, గంగాధర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెస్ వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

**- రెండున్నరేళ్లలో మెరుగైన సేవలందిస్తున్నాం - తంగళ్లపల్లి సబ్ డివిజన్ ఏర్పాటు చేశాం.**
**- సొంత భవనం నిర్మాణం కోసం కృషి - సంస్థ చైర్మన్‌గా ఉన్న...పార్టీ కార్యక్రమాలకు తక్కువగా పాల్గొంటున్న గాజి**
**- సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు - విలేకరులతో ఇష్టాగోష్టిలో తన మనోగతం వెల్లడి**

**సూర్య తంగళ్లపల్లి**

సిరిసిల్ల వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తూ, తన రెండున్నర పదవి కాలంలో 50 శాతం అనుకున్న పనులు చేశామని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. ఈమేరకు తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తంగళ్లపల్లి సెస్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిలో తన మనోగతంను వెల్లడించారు. తంగళ్లపల్లి మండల నుంచి సెస్ డైరెక్టర్‌గా నిలిచి,సెస్ చైర్మన్‌గా ఎన్నికయ్యాయని పేర్కొన్నారు. చైర్మన్‌గా ఎన్నికయ్యాకా పార్టీ కార్యక్రమాలకు ఎక్కువగా వెళ్లలేకపోతున్న. సొసైటి చైర్మన్‌గా ఉన్న పార్టీలకతీతంగా ఉంటున్నాను. వినియోగదారులకు సేవకే కేటాయిస్తున్న. సంస్థ అభివృద్ధికి పాలకవర్గం అంతా కృషి చేస్తున్నాం. పార్టీ కార్యక్రమాలకు తక్కువగా వెళ్తున్న.మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నాను. తంగళ్లపల్లి మండలంలో అనుకున్న పనుల్లో 50 శాతం వరకు పూర్తి చేశామన్నారు. లూజు వైర్లు, పాత ట్రాన్స ఫార్మర్ల ప్లేసులో కొత్త ట్రాన్స ఫార్మర్లు ఏర్పాటు చేశామమన్నారు. పాత ఇనుప స్థంభాల్లో కొత్త స్థంభాలను ఏర్పాటు చేస్తున్నామ న్నారు. తంగళ్లపల్లి సబ్ డివిజన్ ఏర్పాటు చేశామని, తంగళ్లపల్లి మండల కేంద్రంలో సబ్ డివిజన్ కార్యాలయాన్ని అద్దె భవనంలో ఏర్పాటు చేసి, కొనసాగిస్తున్నామన్నారు. సొంత భవనం కోసం స్థలం కోసం గత ప్రభుత్వంలోనే దరఖాస్తు చేశామని, పెండింగ్లో ఉందన్నారు. తర్వాత స్థలం కేటాయించడం జరగలేదన్నారు. ప్రభుత్వం స్థలం సేకరిస్తే, 15 గుంటల్లో సబ్ డివిజన్ కార్యాలయం నూతన భవనంను నిర్మాణం చేస్తామన్నారు.ప్రభుత్వ భూమి కేటాయించకపోవడంతో బద్దెనపల్లిలోని టెక్స్టైల్ పార్క్ 15 గుంటల స్థలం కోసం రెండు



నెలల క్రితం టెక్స్టైల్ శాఖకు ప్రతిపాదనలు, నివేదిక అందించామన్నారు. టెక్స్టైల్ ఫార్క్ స్థలం కేటాయిస్తే, రూ. 1.20 కోట్లతో భవనం నిర్మాణం చేస్తామన్నారు. ఇందుకు డిజైన్లను సైతం రూపొందించామన్నారు. స్థలం కేటాయిస్తే, స్థలంకు డబ్బులు చెల్లించి, భవనం నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు. సబ్ డివిజన్ సొంత భవనం నిర్మాణం చేస్తే సబ్ డివిజన్ పరిధిలోని మూడు మండలాలలోని వినియోగదారులకు అందుబాటులో సేవలు అందించడం సాధ్యమవుతుందన్నారు. టెక్స్టైల్ పార్క్ సబ్ డివిజన్ భవనం ఏర్పాటు చేస్తే, పరిశ్రమలకు, రైతులకు, వినియోగదారులకు సేవలు మరింత మెరుగ్గా అందించవచ్చన్నారు. తంగళ్లపల్లి సబ్ డివిజన్లో పనిచేస్తున్న సెస్ అధికారులు, ఎఈలు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిపి గజాభింకార్ రాజన్న, సింగిల్ విండో చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, సెస్ సిబ్బంది ఉన్నారు.

## పాఠశాలలో శ్రావణ మాస ప్రారంభ వేడుకలు

**సూర్య,రాయికల్**



సనాతన హిందూ ధర్మంలో చాంద్రమానం ప్రకారం పన్నెండు మాసాలలో ఎంతో పవిత్రత కల్గిన మాసం శ్రావణ మాసమని తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు.రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో శుక్రవారం పదవతరగతి విద్యార్థులు శ్రావణ మాసం ప్రారంభ వేడుకలు తరగతి ఉపాధ్యాయులు గుండేటి తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రావణ మాసం అంటే శుభ మాసమని, ఈ నెలలో వచ్చే సోమ, మంగళ, శుక్ర,శని వారాలు ఎంతో పవిత్ర మైనవని పలు పండుగలు వస్తాయని తెలిపారు.శ్రావణ మాసం చంద్రుడి మాసమని చంద్రుడు మనః కారకుడని సంపూర్ణముగా మనస్సు మీద ప్రభావము చూపే మాసము ఈ శ్రావణ మాసమని, విద్యార్థులు మనస్ఫూర్తిగా ఇష్టపడి చదివితే మంచి ఉత్తీర్ణత సాధిస్తారని ఉపాధ్యాయులు సూచించారు.ఈ మాస మందు సూర్యుడు సంచరించు నక్షత్రముల ప్రభావము చంద్రుని మూలకముగా మన మీద ప్రభావం చూపుతాయని వారు అన్నారు.మనస్సు మీద మంచి ప్రభావము ప్రసరించి మానసిక శాంతి పొందడానికి సరస్వతీ ఆరాధన చేయాలని కోరారు.పండుగలతో,పర్వదినాలలో అలరారుతూ భక్తుల పాలిట సౌభాగ్యదాయినిగా నిలిచిన మాసం శ్రావణమాసమని వివరించారు.హయగ్రీవ ఆరాధన చేస్తే ఉన్నత విద్య వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.రాజేశం,పి.రాజశేఖర్,ఎ.పద్మ,సి.మహేశ్వర శర్మ జి.తరంగిణి, ఎ.రజిత,పి.రమేష్,ఆర్ జయదేవ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**- ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్**

**సూర్య,రాయికల్**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం లోని మైతాపూర్ గ్రామంలో భూపెల్లి కవిత గోపి, బొమ్మెన మమత మొగిలి,బొమ్మెన లావణ్య సుల్తాన్,మకిలి రాజవ్వ ముత్తయ్య ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముగ్గు పోసి, భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు.అర్హులు ఎవరైనా ఇండ్లు మంజూరు కాకపోతే ఆందో ళన చెందాల్సిన అవసరం లేదనీ,అర్హులు అందరికీ ప్రభుత్వం తప్పకుండా ఇండ్లను మంజూరు చేస్తుందని ఆయన అన్నారు.అనంతరం ఇటిక్యాల గ్రామంలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవనంకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.అలాగే ఇటిక్యాల గ్రామానికి చెందిన పంచతీ మల్లవ్వ కు,రాయికల్ పట్టణానికి చెందిన రవితేజకు దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా ఒక్కొక్కరికి మంజూరైన రూ. 50 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, పంచాయతీ రాజ్ ఏ.ఈ.ప్రసాద్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గన్నే రాజి రెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రావు, రవీం దర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ముకీద్, తిరుపతి గౌడ్, గ్రామ, మండల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా జన్మదిన వేడుకలు

**- ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సత్కారం**
**- ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ**


**సూర్య, వేములవాడ**



టియుడబ్ల్యూ హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా జన్మదిన వేడుకలను శుక్రవారం జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జర్నలిస్టులు పట్టణంలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం లాయక్ పాషాను శాలువాతో సత్కరించి, గజమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులందరికీ లాయక్ పాషా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తమ సంస్థ బలోపేతానికి కృషి చేస్తూనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నర్సయ్య, సీనియర్ జర్నలిస్ట్ తహెర్ పాషా మొకాళ్ళా ఎల్లారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, టెంజు ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు,ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, జిల్లా రమేష్, బండి శ్రీకాంత్, రజనీకాంత్, వేణు, రాజేందర్, నయిమొద్దిన్, గంగాధర్, జునైద్, ఫహద్ సంతోష్, ముషహిద్, వెంకటేష్, అజరొద్దీన్, సోహెల్ పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో వైభవంగా శ్రావణమాసం వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణ ఆదర్శ్ నగర్‌లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో మొదటి రోజు భాగంగా అమ్మవారికి గాజులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అష్టలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకుడు బూరుగు రామస్వామి గౌడ్, తో పాటు ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, పురుషోత్తం, కోటగిరి మహేష్, ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్, అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీపేరంబదూరి శ్రీనివాస్, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రాసవాలు జరిపేలా చూడాలని వైద్య అధికారులకు సూచించారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లు సమయపాలన పాటించాలి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జగిత్యాల జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముసుకు జైపాల్ రెడ్డి, ఆర్ఎంఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టం పురుషోత్తం రావు పటేల్‌కు ఘన స్వాగతం


**సూర్య సిరిసిల్ల టౌన్**



వేములవాడ మున్నూరు ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేస్తున్న మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్‌కు సిరిసిల్ల నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం ఘన స్వాగతం పలికింది.మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరవుతున్న రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం పటేల్‌ను సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద సిరిసిల్ల నియోజకవర్గ మున్నూరు కాపులు ఘన స్వాగతం పలికారు. గజమాలతో,శాలువాలతో సత్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేములవాడకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో గడ్డం నరసయ్య, బోప్ప దేవయ్య, అగ్గి రాములు, దుమాల శ్రీకాంత్, ఆకుల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా దుమాల శ్రీకాంత్

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా దుమాల శ్రీకాంత్ నియమితులయ్యారు. రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్,వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ శనివారం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.దుమాల శ్రీకాంత్ గతంలో మున్నూరు కాపు సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా,రాష్ట్ర సభ్యునిగా వివిధ హెూదాల్లో సంఘం అభివృద్ధికి సమర్థవంతంగా పనిచేశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తంకు, వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్‌కు, మున్నూరు కాపు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### టెర్మినేట్ అయిన 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగుల

# పునర్నియామకానికి సింగరేణి యాజమాన్యం అంగీకారం

**- డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో గుర్తింపు కార్మిక సంఘానికి, యాజమాన్యానికి మధ్య కుదిరిన ఒప్పందం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టెర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఈ విషయంపై గురువారం (24 వ తేదీ) హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈజేఎంఈటీ లు విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది. కాగా వీరి పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి తిరిగి ఉద్యోగాలు కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 2024 సంవత్సరం నవంబర్ లో జరిగిన డైరెక్టర్ పా స్థాయి నిర్మాణాత్మక సమావేశంలోనూ, ఆ తర్వాత ఈ ఏడాది మార్చిలో చైర్మన్ స్థాయిలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలోనూ అజెండా అంశంగా చేర్చి చర్చించడం జరిగింది. దీనిపై గత జూన్ 27వ తేదీన డైరెక్టర్ పా స్థాయిలో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించి ఒక ద్వైపాక్షిక అంగీకారానికి రావడం జరిగింది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోసారి చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడం జరిగింది. టెర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ సర్వీస్ విషయాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన వారు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలని ఉంటుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) డి.శ్రీనివాసులు, సింగరేణి సంస్థ తరపున డైరెక్టర్ (పా)గౌతమ్ పోట్రు, జీఎం (సి.పి.పి.) ఎ.మనోహర్, జీఎం (పర్సనల్) కవితా నాయుడు, హెచ్ఓడి (ఎంఎస్) రవి బొజ్జ, గుర్తింపు కార్మిక సంఘం తరపున అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కె.రాజ్ కుమార్, నాయకులు కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్ది ఎల్లయ్య, వై.వి.రావు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**సూర్య, హుజూరాబాద్**

సిఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు దహనం చేశారు. అనంతరం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో సిఐ కరుణాకర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, స్థాయిని మరిచి విమర్శలు చేయడం సహించరాదని, మరోసారి విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టి డబ్ల్యూ జె ఎఫ్ నూతన కార్యవర్గం

**సూర్య, జగిత్యాల**

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల, మైనార్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జగిత్యాల లోని బిఎల్ఎన్ గార్డెన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (%జేజీఫ్%) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవ రాజు, ప్రధాన కార్యదర్శి మేన్నేని రవీందర్ రావు, ఉపాధ్యక్షులు కాసం శ్రీనివాస్ రెడ్డి, రాగం రమేష్, కోశాధికారి మేన్నేని శ్రీనివాస రావు, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు గోపాటి నరేందర్ రావు, మాకు రాజలింగం, కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు మాణిక్యం గంగాధర్, బొల్లం అజయ్ కుమార్, శ్రవణ్ కుమార్, భోగ సాగర్ ఉన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో నిర్లక్ష్యం చేయవద్దు

**- ఆర్జీ-2 ఏరియా జీఎం బి.వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ఉత్పత్తి, ఉత్పాదకత పై అధికారులతో సమీక్షా సమావేశంలో జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ ఉత్పత్తి విషయంలో నిర్లక్ష్యం వద్దని అన్నారు. ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ఉపరితల గని ఉత్పత్తి ఉత్పాదకతపై ఆయన ప్రాజెక్టు కార్యాలయం నందు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓసీపీ-3 గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై యంత్రాల పనితీరు, విడిభాగాలు, పని స్థలాలు, అధికంగా కురుస్తున్న వర్షాలు తదితర విషయాలు చర్చించారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని కోరారు. అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేయాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, వర్షాలు ఎక్కువగా పడుతున్న క్రమంలో హాలేజి రోడ్డు కాలువలు వర్షపు నీరు నిలువకుండా చూడాలని ఏరియా అధికారులకు దిశ-దిశ నిర్దేశం చేశారు. వర్షాల వల్ల ఉత్పత్తికి, రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఆఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డీజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం (పర్సనల్) %ఆ% అధికార ప్రతినిధి పుప్పాల అరవింద్ రావు, మేనేజర్ భరత్ కుమార్, సంక్షేమాధికారి అజీజ్ , అన్ని విభాగాల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి

**- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్నజాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాదులోని సింగరేణి భవన్ లో ఇటీవల సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్ ) గా నియమితులైన బి. వెంకన్నజాదవ్ (ఐ.ఆర్.టి.ఎస్)ని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ రమేష్, ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పూల బోకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ సింగరేణి గిరిజన ఉద్యోగులకు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో వెంకన్న జాదవ్ యొక్క సహాయ సహకారాలు చాలా అవసరం అని వారిని కోరారు. సింగరేణిలో వెంకన్న జాదవ్ ను చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గా నియమించడం పట్ల హర్షం వెలిబుచ్చుతూ, సింగరేణి సీఎండీ నునావత్. బలరాంకు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందర్భంగా వెంకన్న జాదవ్ మాట్లాడుతూ తాను సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రక్షణ చర్యలు పాటిస్తూ ప్రమాద రహిత సింగరేణి సంస్థగా పేరొందాలి

**- జీఎంలు వెంకటయ్య, మధుసూదన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రక్షణ చర్యలు పాటిస్తూ ప్రమాద రహిత సింగరేణి సంస్థగా పేరొందాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య, రీజియన్ సేఫ్టీ జీఎం సుంకరి మధుసూదన్ రావు లు అన్నారు. ఆర్జీ-2 ఏరియాలోని సింటార్స్ (ఎస్ఎంటిసి) నందు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ఈపి ఆపరేటర్లకు మరియు ఎంవి డ్రైవర్లకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. అంతర్గత రక్షణ భాగం (ఐఎస్ఓ) సింగరేణి వారిచే ఈ కార్యక్రమం సింగరేణి లోని అన్ని రీజియన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో ముఖ్యంగా ఉపరితల గనుల్లో ఇతర డిపార్ట్మెంట్ స్టోర్స్, ఏరియా వర్క్ షాప్, సిఎస్పి లలో పని చేస్తున్న ఈపి ఆపరేటర్లు ఎం.వి డ్రైవర్లకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ను అమలు చేయుట పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాల నివారణకు ఉద్దేశించిన ముందస్తు చర్యలు సిఓపి / ఎస్ఓపి లను అమలు పరచడం మొదలైన విషయాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ ఈపి ఆపరేటర్లు, ఎంవీ డ్రైవర్లను ఉద్దేశించి ఓసీ గనులలో ఈపి ఆపరేటర్ల పాత్ర, డిపార్ట్మెంట్లలో ఎంవి డ్రైవర్ల భాగస్వామ్యం చాలా విలువైనదని, అనుభవంతో కూడిన జాగ్రత్తలు ముందస్తు చర్యలు తీసుకొని జీరో హర్మ్ అనే సింగరేణి సేఫ్టీ లక్ష్యాన్ని సాధించే దిశగా పటిష్టమైన భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రమాద రహిత సింగరేణి సంస్థగా సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఆఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) %ఆ% అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, అధికారుల సంఘం ప్రతినిధి సంజీవ్, నిమ్ డీజీఎం హుస్సైనీ, డీజీఎం (ఐఎస్ఓ) ఎస్ఎంటిసి జీవి.విజయ్ కుమార్, ఈపి ఆపరేటర్లు, ఎం.వి డ్రైవర్ల తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలో అతిక్రమించిన ట్రాక్టర్ యజమానికి జరిమానా

**సూర్య, ఎలిగేడు**



మండలం లోని సుల్తాన్‌పూర్‌లో నిబంధనలను అతిక్రమించి కె జి విల్ ట్రాక్టర్‌ను రోడ్డు పై తీసుకెళ్తున్న గడ్డం రామిరెడ్డి ట్రాక్టర్ నెంబర్ బి/నెంబర్ %టూ22బీ%3667 కు పోలీస్ పెట్రోలింగ్ చేస్తుండగా ఎలిగేడు ఎస్ ఐ తనుగుల సత్యనారాయణ పట్టుకొని తహసీల్దార్ కు అప్పగించగా తహసీల్దార్ రూ. 5 వేల జరిమానా విధించడని ఆయన తెలిపారు. ఖరీఫ్ సిజన్ కు ముందుగానే ట్రాక్టర్ యజమానులకు సూచించారు. అయినా వారి లో మార్పు రాలేదని ఇంకా ఎక్కడైనా రోడ్ల పై కె జి విల్ ట్రాక్టర్ ల ను నడుప వద్దని వారు సూచించారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

**- జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్**

**సూర్య, పెగడపల్లి**

జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ పేర్కొన్నారు. నంచర్ల, పెగడపల్లి సహకార సంఘాలను ఆయన శుక్రవారం సందర్శించి గోదాములలోని ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీవో మాట్లాడుతూ.. యూరియా కొరత నెలకొందనే తప్పుడు ప్రచారంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇది తప్పు అని రైతుల అవసరాల మేరకు యూరియాను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.జిల్లాలో పంటల సాగుకు అనుగుణంగా ప్రభుత్వం ఎరువుల కోటాను కేటాయించిందని, దాని ప్రకారం అన్ని మండలాలకు ఎరువుల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పంట పొలాల్లో యూరియాను మోతాదుకు మించి వాడొద్దని, అవసరం లేకున్నా వాటిని నిల్వచేయద్దని డీసీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ సహకార సంఘాల సీఈవోలు రౌతు మధుకర్, తడకమట్ల గోపాల్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల క్వార్టర్ లకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 ఏరియా 8వ కాలనీ లోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంత వరకు క్వార్టర్ లేని మరియు చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆర్జీ-2,3 ఏఎల్పీ, అధికారులకు ఆఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) %ఆ% అధికార ప్రతినిధి అరవింద్ రావ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు.

# నిందుతులను పట్టుకోవడంలో పోలీస్ జగిలాలు పాత్ర కీలకం

## - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

## - పోలీస్ జాగిలాలకు నుతంగా నిర్మించిన గదులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**
పోలీస్ జగిలాలు నేర పరిశోధన,భద్రతా చర్యలు,మాదకద్రవ్యాల నియంత్రణ,విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. పోలీస్ జగిలాల సంరక్షణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాటి కోసం నూతనంగా నిర్మించిన గదులను శుక్రవారం ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయన్నారు.హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం,సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ,ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు



జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలు, బాంబులు ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని,జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో ఆధారాల సేకరణలో జాగిలాల పనితీరు ప్రశంసనీయమైనదని వెల్లడించారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ,వైద్య సంరక్షణ, తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన హ్యాండ్లర్స్ ఉన్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు కృష్ణ, మొగిలి, నటేష్,ఆర్.ఐ లు రమేష్,యాదగిరి,ఎస్.ఐలు,ఆర్.ఎస్.ఐ లు, డాగ్స్ హ్యాండ్లర్స్ కార్తీక్,సురేష్, శ్రీనివాస్, కిరణ్,సిబ్బంది పాల్గొన్నారు.



# రాత్రి నిఘా తో నేరాల అదుపు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## - అర్ధరాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీ

**సూర్య, జగిత్యాల**
రాత్రి వేళలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా నేరాలను అధిక శాతం నిరోధించవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావం ను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యం అని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను తనిఖీ చేయడం తో పాటు వారి వేలిముద్రలను సేకరించి, గత నేర చరిత్ర గల నిందితులతో సరిపోల్చడం జరుగుతోంది అన్నారు. అనుమానాస్పద, అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే లక్ష్యంగా జిల్లాలో అనేక ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు.

## సింగరేణిపై వరుణుడి ప్రభావం...రూ.380 కోట్ల నష్టం...!

### - తగ్గిన 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థపై వరుణుడి ప్రభావం కనవస్తుంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ఉత్పత్తి ముందుకు సాగ...డం లేదు. సింగరేణి లో 17 ఓపెన్ కాస్ట్ లు ఉండగా వర్షం మూలంగా బొగ్గు ఉత్పత్తి పై ప్రమాదం చూపింది. డంపర్లు, డోజర్లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సుమారు 10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి నష్టం వాటిల్లగా రూ.380 కోట్ల నష్టం వాటిల్లినట్లు సమాచారం.





# ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందడమే కాంగ్రెస్ సర్కార్ ఎజెండా

## - ఎంపీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**
పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సబ్బ ండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండల ంలోని మంగళపల్లి గ్రామంలో గ్రామ ఇంచార్జి గుర్రం రాజేందర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు ఒరుగుల రమేష్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో మంగళపల్లి గ్రామాభివృద్ధికి పాటుపడతామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతి రెడ్డి, మన్మోహన్ రెడ్డి, ఎవన్ రెడ్డి, బదుగు నరేష్, బదుగు పద్మ నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, ముద్దం తిరుపతి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,ముద్దసాని రంగన్న, మునిగాల చందు, నెరువట్ల మల్లేశం, మావురపు రాములు, కడారి శంకర్, చుప్పశ్రీనివాస్, పెరుమాండ్ల రవి, పత్తిపాక నరేష్, ఈర్ల స్వామి, తోడేటి దేవిడ్, రవీందర్ రెడ్డి, సత్తు శ్రీనివాస్, కోలపురి శ్రీకాంత్, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కళ్యాణపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, కొట్టె చందు, నూనె చందు, బల్మూరి సత్యనారాయణ రావు, బొడిగె తిరుపతి, తోడేటి విద్యాసాగర్, దుంపల బలెందర్, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 27 న గ్రామ పాలనాధికారి అభ్యర్థులకు రాత పరీక్ష

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**
ఈ నెల 27 ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 01 వరకు నిర్వహించే గ్రామ పాలన అధికారి రాత పరీక్ష జగిత్యాల జిల్లాలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల – పి.జి.బ్లాక్, రూసా బిల్డింగ్, ధర్మపురి రోడ్, జగిత్యాలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందుగా పరీక్ష హాలులోకి అనుమతించ బడతారు. అభ్యర్థులు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని రావాలి అన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ పైన ఫోటో అతికించి, వారు పనిచేయు కార్యాలయ అధికారి సంతకం ముద్ర ఫోటో పైన వచ్చు విధంగా చేయించుకోవాలి. అభ్యర్థులు హాల్ టికెట్లని %జబూా% వెబ్ సైట్ %https://ccla.telangana.gov.in/ employeeDetails.do% నుండి డౌన్లోడ్ (బ్లాక్ %�do% వైట్ లేదా కలర్) చేసుకోవాలి. 5. పరీక్ష కేంద్రానికి సంబంధించిన సందేహాలు ఉన్నచో హెల్ప్ డెస్క్ నెంబరు. 9949317615 కి కార్యాలయ పని వేళలో సంప్రదించగలరు.

# అనారోగ్యంతో మాజీ ఈపి ఫిట్టర్ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**
ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–2 ప్రాజెక్ట్ లో పనిచేసే మాజీ ఈపి ఫిట్టర్ కొవ్వూరి రాజన్న(బాబు) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అనారో గ్యంతో కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్ర వారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వెల్లబుచ్చారు.



# ఎస్ బిఐ నూతన ఫీల్డ్ ఆఫీసర్ గా శ్రీకాంత్

**సూర్య, సెంటినరీ కాలనీ**
సెంటినరీ కాలనీ లోని ఎస్ బిఐ బ్యాంకు నూతన ఫీల్డ్ ఆఫీసర్ గా ఐ.కె.శ్రీకాంత్ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసే భరత్ గోదావరిఖని కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీకాంత్ విధులలో చేరారు.



# అధికారుల క్వార్టర్ లకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**
ఆర్జీ–2 ఏరియా 8వ కాలనీ లోని జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంత వరకు క్వార్టర్ లేని మరియు చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆర్జీ–2,3 ఏఎల్పీ, అధికారులకు అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (పర్సనల్) %ఆ% అధికార ప్రతినిధి అరవింద్ రావ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో 26 క్వార్టర్లకు గాను 20 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 20 మంది హాజరైనారు. అందులో 5 మంది అధికారులు క్వార్టర్లను తీసుకున్నారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## - మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలం లో నకిలీ విత్తనా లను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. (ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం), డీసీఎంఎస్ షాపులను మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తనిఖీ చేశారు. రామగిరి మండలం లో అందుబాటులో 185 మెట్రిక్ టన్నుల యూరియా అనగా 4100 బస్తాలు ఉన్నట్టు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న వర్షాల వల్ల మొక్క యూరియాను తీసుకునే వీలు లేదు కాబట్టి రైతు సోదరులు జాగ్రత్తగా యూరియాను చూసి వాడాలని తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత నానో యూరియా ద్రావణాన్ని ఒక లీటర్ కి 500 ఎం ఎల్ ద్రావణాన్ని ఆకులపై పిచికారి చేసినట్లయితే నానో యూరియా 50 నానో మీటర్ల మైక్రాన్ కంటే తక్కువ ఉండటం ద్వారా పత్ర రంధ్రాల ద్వారా చొచ్చుకుపోయి వేగవంతంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. తద్వారా మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. అదే విధంగా 19–19–19, పొలిఫిడి వంటి ద్రావణాలను పిచికారి చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.



## ఇ.డి కోల్ మూమెంట్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా రామగుండం రీజియన్ కు విచ్చేసిన బి.వెంకన్న జాదవ్( ఐ.ఆర్.టి.ఎస్) ను శుక్రవారం రామగుండం లోని ఇల్లందు అతిథి గృహం నందు రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలకు సంబంధించిన వివరాలను, అలాగే బొగ్గు ఉత్పత్తి, రవాణా సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం–1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, రామగుండం రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ డి.బైద్య, తదితరులు పాల్గొన్నారు.



# ఆదరించి గెలిపించారు అందరికీ అండగా ఉంటా

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**

ఆదరించి గెలిపించారు అందరికీ అండగా ఉంటానని నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో రేణుక ఎల్లమ్మ ఆలయం దగ్గర జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రాయికల్,మహితాపూర్‌కి చెందిన 80 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్లను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేసారు.ఈ





కార్యక్రమంలో భాగంగా ముందుగా రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.గౌడన్నలకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య కిట్ల పంపిణీ చేపట్టారనీ, గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని పలు పరమార్గలలో సమస్యలు దృష్టికి వచ్చాయని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు. రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలనీ గీత కార్మికులకు సూచించారు. రాయికల్ ఎక్సైజ్ సర్కిల్ ధర్మపురి నుండి జగిత్యాలకు మార్పుడం జరిగిందనీ అన్నారు. రాయికల్ పట్టణం అభివృద్ధికి రూ.20 కోట్ల వరకు నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిణి సునీత, ఎక్సైజ్ సి ఐ సర్వేశ్వర్,పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి,రాజి రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, గౌడ సంఘం అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీకాంత్ విఠల్,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,గంగారెడ్డి, పడిగేల రవీందర్ రెడ్డి,నారాయణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్,అనుపురం శ్రీనివాస్ గౌడ్, రాజేశంగౌడ్, అధికారులు,గౌడ సంఘం నాయకులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా**

**సూర్య, మెట్‌పల్లి**

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారని, అందువల్ల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్పితే బయటకు వెళ్ళకూడదని కోరారు. వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు. అదే విధంగా రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధికారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ హఫీజ్, షాహిద్ హుస్సేన్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

**- ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య, బాన్సువాడ రూరల్**

ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. శుక్రవారం బాన్సువాడ పోలీస్ స్టేషన్?ను ఆయన తనిఖీ చేశారు. ఆస్తి సంబంధిత నేరాలపై సిబ్బందితో సమీక్షించారు. ముందుగా రోల్ కాల్‌ను పరిశీలించి, హాజరు, గైర్హాజరైన సిబ్బంది వివరాలుతెలుసుకున్నారు. ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసుల ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అన్నిరకాల విధులను తెలుసుకొని ఉండాలని, మారుతున్న సమాజా



నికి అనుగుణంగా, ఎలాంటి విధులనైనా చేయ గలిగే విధంగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. పాత నేరస్తులపై నిరంతర నిఘా, నైట్ బీట్, పెట్రోలింగ్‌లో అప్రమత్తంగా ఉండాలన్నారు . నేరాల నివారణ, ఛేదనకు సీసీ కెమెరాలు ఎంతగానోఉపయోగపడతాయని, ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. భారీగా వర్షాలు కురిసే నేపథ్యంలో బాన్సువాడ ట్యాంక్ బండ్, మంజీర డ్యాంను పరిశీలించారు. వాగులు, వంతెనలు దాటి ప్రయాణించవద్దని, సెల్ఫీలు తీసుకోవడం.. చేపల వేటకు వెళ్లడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ విఠల్ రెడ్డి, సీఐలు అశోక్, తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 30న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



ఈనెల 30 బుధవారం రోజున సిరిసిల్లలో తలపెట్టిన మాదిగల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ సభను విజయవంతం చేయాలని మాదిగల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,రాష్ట్ర నాయకులు అంకని భాను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగ జాతి నుండి ఎమ్మెల్యేలుగా,మంత్రులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను సన్మానించుకునే బాధ్యత మనందరిపై ఉన్నందున ఈ నెల 30 బుధవారం రోజున సిరిసిల్ల కే కన్వెన్షన్ లో జరిగే మాదిగల ఆత్మీయ సన్మానం మహోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.30వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి భారీ బైక్ ర్యాలీతో ఫంక్షన్ హాల్ కు చేరుకోవడం జరుగుతుందని, మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్యేలను సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి హాజరవుతారని,జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగలు,మాదిగ ఉపకులాలు భారీగా తరలివచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో నేదునూరి లక్ష్మణ్,కొట్టేపల్లి సుధాకర్,నక్క నరసయ్య, బొట్టు నారాయణ, గొల్లపల్లి పరశురాములు,వంతడుపుల రాము, తంగళ్ళపల్లి దేవయ్య,ఆకునూరి బాలకిషన్,గడ్డం కిరణ్,ఆకునూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య అర్చకుల వేతనాలు పెంచాలి

**- ధూప దీప నైవేద్య సంఘం జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ**

**సూర్య, గంభీరావుపేట**



ధూప దీప నైవేద్య అర్చకుల కనీస వేతనాలు రూ.30వేలకు పెంచాలని సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు రాచర్ల పార్థసారథి శర్మ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని అచ్చయ్య దేవాలయంలో జిల్లా ధూప దీప నైవేద్య కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి శర్మ మాట్లాడుతూ రాష్ట్ర దూపదీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఇటీవల అత్యంత వైభవంగా లోకం సుభిక్షంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని సంకల్పించిన యాగం పరిపూర్ణమై త్యాగ ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని ఇదంతా మూడు రోజుల యాగ ఫలితం అని అన్నారు. సమస్త సుఖినోభవంతు అని దీవించే అర్చకులది దీన పరిస్థితి అని, దీవించే చేతులు ప్రభుత్వం వైపు యాచించే స్థాయికి వచ్చాయని, ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి అర్చకులు అందరికీ కనీస వేతనం పెంచి, ఉద్యోగ భద్రత కల్పించి, హెల్త్ కార్డులు మంజూరు చేయాలనిప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండమాచారి, ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాలచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల రవి, ప్రధాన కార్యదర్శి పరాంకుశం, రమేష్, కందాల వెంకటరమణాచార్యులు, వెంగళం సంతోష్ శాస్త్రి తదితర అర్చకులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలో పుస్తకాల దందా...

**- అడ్డుకున్న డివైఎఫ్ఐ నేతలు**

**- పుస్తకాల గది సీజ్ చేసిన ఎమ్మార్సీ సిబ్బంది**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

విద్యను వ్యాపారంగా మారుస్తూ పేదలకు విద్యను అందని ద్రాక్షలా చేస్తున్నారనే ఆరోపణలకు బలం చేకూర్చే సంఘటన ఎల్లారెడ్డిపేటలో చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ విద్యా సంస్థలో పుస్తకాలు విక్రయి



స్తుండగా డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. సదరు పాఠశాల సిబ్బంది పుస్తకాలు తీసుకొచ్చే క్రమంలో డీవైఎఫ్ఐ నేతలు గుర్తించి అడ్డుకున్నారు. అనంతరం విద్యాధికారులకు సమాచారం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత కాలంగా విద్యార్థుల వద్ద అధిక ఫీజుల వసూలుతో పాటు, అధిక ధరలకు పుస్తకాలు, ఇతర సామాగ్రిని అమ్ముతున్నారని పలుమార్లు ఎంతవారో చెప్పినా పట్టించుకోవ డం లేదని ఆరోపించారు. మండల విద్యాధికారి ఆదేశాలతో ఎంఆర్సీ సిబ్బంది పుస్తకాల గదిని సీజ్ చేశారు. పాఠశాల అక్రమాలపై చర్యలు తీసుకునేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని మహేష్ హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది సాయిచందు, చింతల బాలసాయి తదితరులు ఉన్నారు.

## కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైనాల రాజు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వైనాల రాజును నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు శుక్రవారం జారీ అయ్యాయి. కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షునిగా మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటు గా ఉంటూ గత ఎన్నికల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉండి తన వంతుగా ఎన్నికల్లో అందరితో కలిసి శ్రీధర్ బాబుకు మెజార్టీ రావడానికి కారణమయ్యాడు. అలాగే వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్య, సభ్యులుగా గుమ్మడి వెంకన్న అబ్దుల్ రఫీక్, గుగులోతు ప్రవీణ్ కుమార్, పుల్లెల సతీష్, ఆరెల్లి శ్రీనివాస్, దాసరి గట్టయ్య, ముసుగుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య, సిద్ధం మురళి, బి బుచ్చారావు, గుండ భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, ఇనగంటి భాస్కరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి,మంథని వ్యవసాయ ఏడి, కమాన్ పూర్ గ్రామ ప్రత్యేక అధికారిలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా వైనాల రాజు చైర్మన్‌గా నియమితులు కావడంతో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు.